నిర్భయమైన వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం


TELUGU DAILY

20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్

ఆదివారం 07-07-2024 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 82 రూ॥ 6.00







# బాబాలు కాదు...

# బద్మాష్ గాళ్లు!



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

## స్వాములు కాదు సన్నాసులు.

## జనం బలహీనతలే బాబాలకు పెట్టుబడి.

- ఆధ్యాత్మిక ముసుగులో కొందరు బాబాల తిక్క వేశాలు.
- కొత్త బాబా వచ్చిండంటే చాలు పరుగెత్తుతారు వెర్రి జనాలు.
- బాబాల పాద దూళి కోసం పాకులాటలా...
- సిగరెట్ కాల్చితే వచ్చే బూడిద కోసం పడిగాపులా...
- సన్యాసి చింతనలో సన్నాసి వేశాలా!
- బాబాలు ఎక్కడ పడితే అక్కడ తడిమితే ఆరోగ్యమా!
- మహిళల మీద నుంచి నడిస్తే పిల్లలు పుడతారా!
- స్వామీజీలు తినగా మిగిలిన ఎంగిలే మహా ప్రసాదమా!
- ఆధ్యాత్మిక ముసుగులో అరాచకాలు చేస్తున్నారు.
- బాబాలుగా మారి అత్యాచారాలు చేస్తున్నారు.
- దైవ దూతల ముసుగులో దుర్మార్గాలు చేస్తున్నారు.
- దేవుడు కనిపించాడని లేనిపోనివి చెప్పి మోసాలు చేస్తున్నారు.
- అలాంటి దొంగ స్వాములే ప్రజాదరణ పొందుతున్నారు.
- దొంగ బాబాలను నమ్మి నాయకులు పరుగెత్తున్నారు.
- వారి ఆశీస్సుల కోసం ఆరాటపడుతున్నారు.
- కనికట్టు విద్యలు చూసి చలించిపోతారు.
- అబ్రకదబ్ర వేశాలు నిజం కాదని తెలినా గుడ్డిగా నమ్మేస్తారు.
- కాల మహిమను నమ్మరు...కష్టపడి బతకాలనుకోరు.
- బాబాలను నమ్మి బాగుపడాలనుకుంటారు.
- ఎంత మంది మోసపోతున్న మూఢ నమ్మకాలు విడిచిపెట్టరు.

## దేవుని పేరు చెప్పి హుండీలు పెట్టి నిలువు దోపిడే.

## త్వరలో మీ నేటిధాత్రి ఎక్స్‌క్లూసివ్ గా

నిఖార్సయిన వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

వసంతాల అక్షరోద్యమం
20 YEARS ANNIVERSARY
TELUGU DAILY

Scan QR to hear and read this news in our Netidhatri

Sunday 07-7-2024 Page : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | Vol: 20 Issue: 73 Rs 6.00

# Chitrapuri Episode-9






Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888



# Culprits Escaped And Implicated Anil

- Why land to elder people in Chitrapuri
- There is no permission for row houses
- As per G.O.No.658 only permission given to apartments
- How 14 acres land occupied and built row houses?
- In the place of row houses at least 2000 flats can be built
- Why 'Kadambari' unexpected departure to America?
- Who are behind in the attempt to put blame on Anil?
- Anil was not in chair when row houses allocated
- Anil has no relation with the issue of row houses
- Deceitful people shared the plots and constructed row houses
- No permission for special houses
- Cine workers remain victims in this fraudulent episode
- Since two decades who continued to be consider as elder people?
- Who played their role behind the screen keeping Anil in forefront?
- How it became possible to take ten plots each?
- Why fled away at the time of to give answer?
- Why there is no answer for the questions raised by Anil?
- Who are preventing the action to dismantle the row houses?

HYDERABAD,NETIDHATHRI:

It is general saying that even God can't catch the household thief. Those who continued as Society Secretaries in previous years had committed all sins whatever they like and withdraw themselves from the responsibilities. Unfortunately present secretay Vallabhaneni Anil has been facing allegations which are nowhere concerned to him. Those who are raising the issue of Chitrapuri don't have full knowledge on what had happened in previous years. They are making comments as they like without knowing the facts and raising criticisms as per their knowledge of understating. Unfortunately such people are not showing any interest to know the reality. Their comments are mainly concentrating on how best can embrace the society and wanting to create problems to Anil. Anil never said that there were no fraudulent practices took place in the society. Those who are making allegations must know the fact that Anil is not responsible for those illegal activities because he was not in Society Chairman Seat when these corrupt practices are said to be held. Now he has no power to alter them. He is working hard in dedication to make justice to cine workers but those who were indulged in fraudulent activities in previous now want to create controversy by making unnecessary allegations. At the same time they want to keep Anil in front and remain themselves behind the scene. They are not willing to make justice to cine workers and creating hurdles to Anil from moving forward in this direction. Such fraudulent hawks want Vallabhaneni Anil to be in this position to continue their activities in the way they want. For this purpose they are not hesitating to make him scape goat with their trick plays in the Chitrapuri episode. For this purpose they are inciting some people and making the society to lose its reputation. At the same time they are creating some insecurity among the cine workers which is a part of their political play. Their final goal is to keep all cine workers outside the society by allocating plots to their followers and near and dear. If it real that they have broad mind towards workers, might have kept themselves away from purchasing the plots and constructing the villas in such places. Row houses remain the best example for their Hippocratic nature. Really speaking construction of row houses is totally illegal. As per the G.O. 658 issued by the government only flats are allowed for the construction. There is no permission to build row houses. Even then, large number of cine 'elders' constructed row houses which is nowhere concerned to Vallabhaneni Anil. There is no society behind the construction of row houses. Those who are making allegations on Anil, don't know the real cause behind. Anil also making it clear that, he is not responsible for the row houses issue. Unfortunately those who are making allegations do not believe on what Anil said. Really speaking some row house owners are behind the people who are in forefront to create controversy with allegations. All the row houses shall be dismantled. This shall be the first and stern action taken by the government. Anil wants the same thing and he is totally against for 14acrs of land held in the hands of 200 persons. If these illegal row houses gets dismantled then in this same place 2000 flats can built for cine workers. Anil is thinking in this way and strongly determined to make justice to workers. For this purpose he wants to call for General Body meeting in the coming month August. He is expecting that all facts related to this issue will come out in this meeting. All fraudulent people became united and constructed row houses. In order to cover their hypocrisy and to show themselves as supporters of workers, such people are now inciting some people against the society. All these 'elders' knows well that these cine workers can't go against them. At the same time they are in full confidence that they can prevent any action of government against them, with their influence among political leaders. This is the reason till now either cine 'elders' or previous governments came forward to negotiate with cine workers on Chitrapuri issue. In previous governments some political leaders advised the cine workers who met them to explain their plights, not to go against such cine 'elders'. During conversations with cine workers political leaders came to know about the row houses and moved the pawns to get some among them and get succeeded. If new government initiate inquiry on this row houses issue, the real face of BRS leaders will also get exposed. Some influential persons purchased ten plots each by keeping the society in their hands. Doing like that they have made lot of injustice to workers. The hidden facts of such leaders will also come out. Kadambari Kirankumar always speaks about the welfare of the workers. It is the time now for him to expose how many row houses he has? Otherwise Vallabhaneni Anil will reveal all those facts during General body meeting in the month of August. At that time the hidden secrets of those who are moving outside with getting bail will also gets exposed. The role of BRS leaders behind them will also gets revealed. Those who are saying parrot words keeping 14acrs of land in their hands by constructing the row houses have to answer the questions raised by society members and workers at the time of the meeting. Then the workers only finalise what to do against these illicit activities.

Anil brought a proposal to build 2000 flats in this 14acres of land where row houses are present. This made so called cine 'elders' who own some of the row houses to get anger against Anil. Immediately they tried to threaten him and finally wanted to remove him from the post. They want to keep another person in the place of Anil. But Anil is determined to make it success to construct twin towers along with apartments in 14 acres. Now some people are in fear about Anil who came out on bail. They are in doubt that this issue may create storm and it is learnt that Kadambari Kiran who always incited some workers against society now left to America. Those who are in bail without court permission shall not leave the country. If he took the permission or not is clearly not known but some people alleging that he went US to escape the meeting. Recently Anil conducted press meet and revealed number issues. This made Kadambari Kiran to remain in dilemma and some people expressing doubt that this embracing situation compelled him to leave India. Now these people who have row houses kept themselves calm. Still there are some unanswered questions. One is who are obstructing the action against row houses? Second one is who are creating hurdles for not implementing the assurance given by Congress? If these questions get proper answer, the problem automatically gets solved.

నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY



20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్



ఆదివారం 07-07-2024 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 82 రూ॥ 6.00




## కాంగ్రెస్‌లో చేరిన మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యే

**బండ్లను కండువా కప్పి ఆహ్వానించిన సీఎం**

**హైదరాబాద్, నేటిధాత్రి :**
ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ఖాతా కూడా తెరవని బీఆర్ఎస్ కు వరుస షాకులు తగులుతున్నాయి. మొన్న ఆరుగురు ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ చేరగా...తాజాగా మరో ఎమ్మెల్యే కాంగ్రెస్ గూటికి చేరారు. గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి శనివారం ఉదయం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, సీఎం రేవంత్ రెడ్డిల సమక్షంలో ఆయన పార్టీలో చేరారు. కాంగ్రెస్ లోకి బండ్ల చేరికతో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఒక్క అలంపూర్ స్థానం మినహా బీఆర్ఎస్ ఖాళీ అయ్యింది. అలంపూర్ నుండి విజయుడు బీఆర్ఎస్ తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దీంతో ఇప్పటి వరకు ఏడురుగు ఎమ్మెల్యేలు చేయిని అందిపుచ్చుకున్నారు.





# 5 గ్రామాలను కోరిన సీఎం రేవంత్

- ముగిసిన సీఎంల స్థాయి భేటీ
- విభజన సమస్యలపై రెండు కమిటీల ఏర్పాటు
- మంత్రులతో ఒకటి, అధికారులతో మరోటి ఏర్పాటు
- అనేక అంశాలతో పాటు, ఐదుగ్రామాల విలీనంపై చర్చలు
- విభజన అంశాలపై రోడ్ మ్యాప్ ఖరారు
- మరోమారు భేటీకి ఇరు రాష్ట్రాల సీఎంల అంగీకారం

**హైదరాబాద్, నేటిధాత్రి :**
విభజన సమస్యల పరిష్కారమే అజెండాగా హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ముగిసింది. దాదాపు రెండు గంటలపాటు సాగిన భేటీలో పది కీలక అంశాలపై ముఖ్యమంత్రులు

10 లో



## ఈ నెల 22 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

**న్యూ ఢిల్లీ, నేటిధాత్రి :**
జూన్ 18వ లోక్‌సభ కొలు వుదీరిన విషయం తెలిసిం దే. జూన్ 24వ తేదీన 18వ లోక్‌సభ మొదటి సెషన్ ప్రారంభం

10 లో

## నీట్ యూజి కౌన్సిలింగ్ వాయిదా

**తదుపరి ఉత్వర్వులు ఇచ్చేవరకు నిలిపివేత**

**న్యూఢిల్లీ, నేటిధాత్రి :**
వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ యూజీ 2024 పరీక్షలో అక్రమాల వ్యవహారం తీవ్ర

10 లో



## నియోజకవర్గానికో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్


**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**హైదరాబాద్, నేటిధాత్రి :**
గ్రామీణ ప్రాంతాల్లోని యువత పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు ప్రతినియోజకవర్గంలో అంబేద్కర్ నాలెడ్జ్

10 లో

# రసాభాసగా గ్రేటర్ కార్పోరేషన్ సమావేశం

- బీజెపి, బీఆర్ఎస్ కార్పోరేటర్ల ఆందోళన
- మేయర్ పోడియం చుట్టుముట్టి రాజీనామాకు డిమాండ్
- ప్లకార్డులు ప్రదర్శించిన బీఆర్ఎస్ కార్పోరేటర్లు





**హైదరాబాద్, నేటిధాత్రి :**
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తొమ్మిదో కౌన్సిల్ సమావేశం రసాభాసగా మారింది. బీఆర్ఎస్ ,బీజేపీ కార్పొరేటర్లు సమావేశం ప్రారంభానికి ముందే ప్రధాన కార్యాలయం ఆవరణలో ఆందోళనకు దిగారు. అనంతరం శనివారం ఉదయం 10 గంటలకు సమావేశం ప్రారంభం కాగా.. నిరసనలతో కొద్ది నిమిషాల్లోనే మీటింగ్ గందరగోళంగా

10 లో

TSTET Telangana State Teacher Eligibility Test

## ఏడాదికి రెండు సార్లు టెట్ నిర్వహణ

**తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ**

**హైదరాబాద్, నేటిధాత్రి :**
టీచర్ పోస్టులకు ప్రిపేరయ్యే అభ్యర్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. ఇక నుంచి ఏడాదికి

10 లో




## ప్రభుత్వ సలహాదారుగా కెకె

**కేబినేట్ ర్యాంక్ కల్పిస్తూ ఉత్తర్వులు**

**హైదరాబాద్, నేటిధాత్రి :**
మాజీ ఎంపీ, సీనియర్ నేత కే.కేశవరావు ప్రభుత్వ సలహాదారుగా నియమితులయ్యారు. ఆయనకు కేబినెట్

10 లో



## తీన్మార్ మల్లన్నపై ఘాటుగా స్పందించిన గ్రూప్-2 అభ్యర్థి సింధు

**హైదరాబాద్, నేటిధాత్రి :**
బీఆర్ఎస్ పెయిడ్ ఆర్టిస్ట్ అని ఆరోపిస్తున్న కాంగ్రెస్ సోషల్ మీడియాతో పాటు పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై గ్రూప్-2 అభ్యర్థి

10 లో

## మంత్రి శ్రీధర్ బాబుతో విపక్ష ఎమ్మెల్యే భేటీ


- నియోజవర్గ అభివృద్ధికి సహకరించాలని వినతి
- ఎమ్మెల్యేలు కలవడంపై సర్వత్రా చర్చ



**హైదరాబాద్, నేటిధాత్రి :**
రంగారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి శ్రీధర్‌బాబును శనివారం భారాస ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, వివేకానందగౌడ, అరికెపూడి గాంధీ, మాధవరం కృష్ణారావు, లక్ష్మారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి కలిశారు. నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈమేరకు నియోజకవర్గాల్లో అభివృద్ధి పనుల సంబంధించిన ప్రతిపాదనలను ఎమ్మెల్యేలు మంత్రికి అందజేశారు. జీహెచ్‌ఎంసీకి నిధులు విడుదల చేయాలని కోరారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి జీహెచ్‌ఎంసీకి నిధులు ఇవ్వలేదని మంత్రి దృష్టికి తెచ్చారు. సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును ఈ ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిశారు. నియోజకవర్గాల్లో అభివృద్ధి

10 లో





## గురుకుల హాస్టల్‌లో బీరు సీసాలు లభ్యం

**మహిళా ప్రిన్సిపాల్ తాగి వేధిస్తుందన్న విద్యార్థినులు**

**సూర్యాపేట, నేటిధాత్రి :**
విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఓ ప్రిన్సిపాల్ తప్పటడుగులు వేశారు. విద్యార్థినులకు, టీచర్లకు ఆదర్శంగా ఉండాల్సిన

10 లో



## ఆ ఏడుగురితో రాజీనామా చేయించాలి

**రాహుల్ గాంధీకి సవాల్ విసిరిన నిరంజన్ రెడ్డి**

**హైదరాబాద్, నేటిధాత్రి :**
కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ రాజకీయ విలువలకు కట్టుబడి ఉంటే కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నేతలతో వారి ఎమ్మెల్యేల పదవులకు రాజీనామా చేయించాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సవాల్ విసిరారు. తెలంగాణ భవన్‌లో నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.

10 లో



## తెలంగాణలో ఐదురోజులు ఇక వానలే వానలు..!

**ఈ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్..!**

**హైదరాబాద్, నేటిధాత్రి :**
తెలంగాణలో రాగల ఐదురోజులు తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

10 లో

# నేడు గోల్కొండ బోనాలు



- భారీగా ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం
- భారీగా పోలీసు బందోబస్తు
- బోనాల ఏర్పాట్లకు మంత్రుల నిధులు విడుదల
- ఆలయాలకు చెక్కులు పంపిణీ చేసిన మంత్రులు

**హైదరాబాద్, నేటిధాత్రి :**
తెలంగాణలో ఆషాఢ బోనాల పండుగను ఎంతో భక్తితో చేసుకుంటారు. ఆదివారం గోల్కొండ బోనాలతో పండగలు ప్రారంభం

10 లో

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
07-07-2024 ఆదివారం

## నూతన డంపింగ్ యార్డ్‌ని పర్యవేక్షించిన భద్రాచలం ఎమ్మెల్యే

**భద్రాచలం, నేటిధాత్రి :**
భద్రాచలంలో ఆదర్శనగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ పనులను పర్యవేక్షించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మరియు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, రత్నం రజనీకాంత్, ఎండి నవాబ్, నర్రా రాము, అరికెల తిరుపతిరావు, భీమవరపు వెంకటరెడ్డి, సరెళ్ళ నరేష్, దొడ్డిపట్ల కోటేష్, యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్, పుల్లగిరి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## పురుగులమందు తాగిన రైతు పరిస్థితి విషమం అని తెలిపిన వైద్యులు

**కారేపల్లి, నేటిధాత్రి :**
ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలోని ఆల్యీతండా గ్రామం సమీపంలో గల పచ్చిపాల భద్రయ్య వ్యవసాయ భూమి ఆక్రమణకు గురైందని మనస్తాపంతో పురుగులమందు తాగిన రైతు పచ్చిపాల భద్రయ్యను ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్‌లో చేర్పించి చికిత్స పొందుతుండగ అతని ఆరోగ్య పరి స్థితి విషమంగ ఉండడంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్ నుండి ప్రైవేట్ హాస్పిటల్ కు తీసుకెళ్లడం జరిగింది అక్కడ వైద్యులు పరిశీలించి గడ్డి మందు సేవించడం వల్ల వాంతులు విరోచనాలు శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా మారిందని పచ్చిపాల భద్రయ్య ఆరోగ్య పరిస్థితి గురించి అక్కడ డాక్టర్లు రెండు రోజులు గడిస్తే గాని ఎమి చెప్పలేమని సేవించింది గడ్డి మందు కాబట్టి ప్రమాదం ఏ క్షణంలోనైనా ఇబ్బంది జరగొచ్చు అని వైద్యులు తెలిపారని అతని కుటుంబ సభ్యులు తెలిపారు పచ్చిపాల భద్రయ్యకు ఎలాంటి హాని జరిగినా దానికి పూర్తి బాధ్యత ఆర్టిఐ మాజీ కమిషనర్ గుగులోత్ శంకర్ అతని బార్య బానోత్ లక్ష్మి పచ్చిపాల శ్రీనువాస్ తండ్రి సోమయ్య శంకర్ పంపిన ట్రాక్టర్ డ్రైవర్లు అతని ముఖ్య అనుచరులు పూర్తి బాధ్యత వహించాలని ప్రభుత్వ రేవెన్యూ శాఖ పోలీసు అధికారులు వారిపైన చట్ట పరమైన చర్యలు తీసుకోని కబ్జా అయిన అతని



భూమిని ఇప్పించి పచ్చిపాల భద్రయ్య కుటుంబానికి న్యాయం చేయాలని ఉసిరికాయలపల్లి గ్రామ ప్రజలు వారి ఆవేదన వ్యక్తం చేశారు.

# బాబూ జగ్జీవన్ రాం జీవితం స్ఫూర్తిదాయకం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో వర్ధంతి వేడుకలు

**వేములవాడ (రురల్), నేటిధాత్రి :**
దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం అని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.శనివారం వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో బాబూ జగ్జీవన్ రాం వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

వారు మాట్లాడుతూ వారు చేసిన సేవలు ఈ తరానికి ఒక స్ఫూర్తిగా నిలిచేల కృషి చేయాలన్నారు.నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలన్నారు.జగ్జీవన్ రామ్ ఒక గొప్ప సంఘసంస్కర్త రాజకీయవేత్త సమాజంలో అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం కుల రహిత సమాజం కోసం పోరాడిన ఒక గొప్ప పోరాట యోధుడు అని అన్నారు.. వారు ఎంపీగా కేంద్ర మంత్రిగా దేశ ఉప ప్రధానిగా దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. జగ్జీవన్ రామ్ కూతురు మీరా కుమారి కూడా వారి అడుగు జాడల్లో నడుస్తూ దేశానికి సేవలు అందించారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో వారు స్పీకర్‌గా ఉండి తెలంగాణ బిల్లు పాసయ్య సమయంలో వారు ఉన్నారని గుర్తు చేశారు. ప్రజలను చైతన్యవంతం చేయడంలో వారు ఎప్పుడు ముందు ఉండేవారన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం నిస్సహాయకులకు సహాయం చేయడానికి అరుగ్యారెంటీలని అమలు చేస్తోదన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి రైతు రుణమాఫీ చేసేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని. అది కూడా ఏకకాలంలో రుణమాఫీ చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. 2008 లో మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్నపుడు ఉమ్మడి రాష్ట్రంలో ఏకకాలంలో రైతులకు 68 వేల కోట్లు రుణమాఫీ చేశామని మళ్ళీ ఇప్పుడు ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీతో రాష్ట్రంలో 31 వేల కోట్లు చేయడం జరుగుతుందని అన్నారు. రైతు బంధును రైతు భరోసాగా పేరు మార్చామని గతంలో గుట్టలకు రియల్ ఎస్టేట్ వెంచర్లకు రైతు బంధు ఇచ్చారని కానీ ఇప్పుడు నిజమైన రైతులకు ఇస్తామని, దానికోసం రాష్ట్రప్రభుత్వం కమిటీ వేసిందన్నారు.
రానున్న రోజుల్లో వారి ఆలోచన పూర్తిగా తీసుకొని పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తోడ్పడుతానని అన్నారు..

## ఘనంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ 123 వ జయంతి

**బీజేపీ మండల శాఖ అధ్యక్షుడువెంకటేష్ గౌడ్.**

**చిట్యాల, నేటిధాత్రి :**
హిందూ జాతీయ వాదమే లక్ష్యంగా.. జనసంఘ్ పార్టీని స్థాపించి..అఖండ భారత నిర్మాణం కోసం తన ప్రాణాలను సైతం అర్పించిన మహోన్నతమైన వ్యక్తి శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని బిజెపి చిట్యాల మండల శాఖ అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు. శనివారం శ్యాంప్రసాద్ ముఖర్జీ 123వ జయంతి సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బుర్ర వెంకటేష్ గౌడ్ మాట్లాడారు. భారతదేశాన్ని విశ్వ గురువుగా నిలబెట్టాలన్న శ్యాం ప్రసాద్ ముఖర్జీ సంకల్పం కోసం ప్రధాని నరేంద్ర మోడీ నిరంతరం శ్రమిస్తున్నారని, అఖండ భారత నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న



యజ్ఞంలో ప్రతి పౌరుడు భాగస్వామి అయ్యేలా నరేంద్ర మోడీ తీసుకుంటున్న నిర్ణయాలు చారిత్రాత్మకమని వెంకటేష్ గౌడ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గుండ సురేష్ గజనాల రవీందర్ అశోక్ చారి మండల మొగిలి సాధసానందం బిజెపి మండల కార్యదర్శి నల్ల శ్రీనివాస్ రెడ్డి బీజేవైఎం మండల అధ్యక్షులు మేదమ్ శ్రీకాంత్ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు అంత మహేష్ ఎస్టీ మోర్చ జిల్లా కార్యదర్శికెమ్సరపు ప్రభాకర్ వుమ్మనవేని రాజేష్ చింతల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

- ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అటెండర్, స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలి
- ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి లద్దునూరి విష్ణు

**జమ్మికుంట, నేటిధాత్రి :**
అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో శనివారం జమ్మికుంట పట్టణం లోని బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి లద్దునూరి విష్ణు మాట్లాడుతూ.. పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి అధిక నిధులు కేటాయించి విద్యార్థులకు మంచి పౌష్టికాహారం అందించాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. కొన్ని పాఠశాల భవనాలు శిలావస్థకు చేరుకున్నాయని వాటికి నూతన భవనాలు నిర్మించాలని అన్నారు. మంచి నీటి సౌకర్యం లేక విద్యార్డులు ఇబ్బంది పడుతున్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో ఫిల్టర్ వాటర్ ఏర్పాటు చేయాలని పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాద్యాయ, అటెండర్, స్కావెంజర్ మరియు పీటీ టిచర్ పోస్టులు భర్తీ



చేయాలని రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరచాలని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన మన ఊరు.. మన బడి.. పథకం ద్వారా సమస్యలను పరిష్కరించి ప్రతి పాఠశాలలో ఈ పథకం వర్తించేలా ప్రభుత్వ చుడాలని విష్ణు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఇల్లందుల శ్రీనాథ్, మొలుగూరి వినయ్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పుంజుకుంటుంది



**సిరిసిల్ల (నేటిధాత్రి):**
రానున్న రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం వస్తుందని,ప్రత్యక్ష రాజకీయాల్లో ముఖ్యపాత్ర పోషిస్తామని మోతె రాజిరెడ్డి అన్నారు.ఈ సందర్భంగా సిరిసిల్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మోతె రాజిరెడ్డి మాట్లాడుతూ తేదీ 7 ఆదివారం హైదరాబాద్ ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్లో నిర్వహించే సభకి నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన తర్వాత మొదటిసారి హాజరవుతున్న నారా చంద్రబాబు రేపటి సమావేశానికి రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆరే మల్లేశం,తుమ్మనపెల్లి సత్యం,బైరగొని ప్రవీణ్ గౌడ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టు పార్టీకి సహకరించవద్దు



**భద్రాచలం, నేటిధాత్రి :**
తమ స్వార్థ ప్రయోజనాల కోసం, ఉనికి కోసం ఆదివాసి ప్రాంత అభివృద్ధికి నిరోధకులుగా మారిన మావోయిస్టు పార్టీకి సహకరించవద్దని గ్రామస్తులకు కౌన్సిలింగ్ నిర్వహించిన పోలీసులు జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ రోజు దుమ్ముగూడెం పోలీసులు మరియు జిల్లా స్పెషల్ పార్టీ సిబ్బంది మండలంలోని మావోయిస్టు ప్రభావిత వలస గుత్తికొయ గ్రామమైన ముల్కనపల్లిలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్ ను నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా అనుమానిత వ్యక్తుల కోసం ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగింది.అనంతరం గ్రామంలో నివసిస్తున్న మొత్తం 21 కుటుంబాలతో సమావేశం నిర్వహించారు. గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు వస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని,అదేవిధంగా తమ స్వార్థ ప్రయోజనాల కోసం తమ ఉనికి కోసం ఆదివాసి ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటూ ఆదివాసీల అభివృద్ధి నిరోధకులుగా మారిన నిషేధిత మావోయిస్టులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించవద్దని గ్రామస్తులకు సూచించినట్లు దుమ్ముగూడెం సీఐ అశోక్ తెలిపారు.దోమల బారిన పడకుండా ఇండ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.డెంగ్యూ మరియు మలేరియా లాంటి విష జ్వరాల ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలని గ్రామస్తులకు సూచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ బి.అశోక్,ఎస్సై పి.గణేష్,%=ా×% హుస్సేన్,స్పెషల్ పార్టీ సిబ్బంది మరియు ముల్కనపల్లి గ్రామ పెద్దలు మడకం రామయ్య, మడకం మాడయ్య మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో టీచర్స్ లేక ఇబ్బంది పడుతున్న పిల్లలు

**సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్**

**భూపాలపల్లి, నేటిధాత్రి :**
టేకుమట్ల మండలంలోని అంకుశాపురం ప్రాథమిక పాఠశాలలో గతంలో ఇద్దరు టీచర్స్ ఉండేది 61 మంది పిల్లలు ఉంటే 41 మందికి వచ్చిర్రు ప్రస్తుతం పదిమంది పిల్లలు మాత్రమే ఉన్నారు వీరికి ఇద్దరు టీచర్లను కేటాయించారు ఒక టీచర్ మాత్రమే జాయిన్ అయినాడు మరొక టీచర్ జాయిన్ కాలేదు ప్రస్తుతం రోజు పిల్లలు మాత్రం బడిలో ఉన్నారు టీచర్ మాత్రం బడిలోలేదు కానీ ప్రభుత్వం మాత్రం ప్రభుత్వ స్కూల్స్ బలోపేతం చేయాలని బడిబాట కార్యక్రమం నిర్వహించింది ప్రభుత్వం ఆశించిన ఫలితాలు మాత్రం ఉండడం లేదు పక్కనే ఉన్న సోమనపల్లి స్కూల్ పరిస్థితి అంతే గతంలో ఉన్న టీచర్ బడికే తాగి వచ్చేది ఇప్పుడు ఒక్క టీచర్ మాత్రమే ఉన్నారు ఆ బడిలో ఉన్నటువంటి పిల్లలకు కూడా సరైన విద్య అందడం లేదు మండలంలో ఉన్నటువంటి ప్రాథమిక స్కూల్లో పరిస్థితిని మండలాధికారి అయినటువంటి ఎంఈఓ గారు తనిఖీ చేసిన దాఖలు ఏనాడు కనబడటంలేదు ఏ స్కూల్లో మౌలిక వసతులు కల్పించిన దాఖలు లేవు ఇందువలన మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రైవేట్ స్కూలు అయిన శాంతినికేతన్ స్కూల్ హవా.... కొనసాగుతోంది ప్రతి గ్రామంలో ఉన్నటువంటి పిల్లలను బస్సు సౌకర్యం కల్పించి వాళ్ళ స్కూల్లో కే పోతున్నారు అధిక ఫీజులు తీసుకున్న ఆయన స్కూల్లో ఉంచి గురుకులల్లో సీటు వస్తే టి సి కావాలంటే 60 నుండి 70 వెయ్యిల రూపాయలు వసూలు చేస్తా ఉన్నాడు మరి పేదవాళ్లు అయితే 30 వేల రూపాయలు తీసుకొని టీసీ ఇస్తున్నాడు .. ఆ స్కూలుకు పోకున్నా అయినా ఆన్లైన్లోనే పేర్లు ఉంటున్నాయి బడికి పోని పిల్లలయి కూడా ఆయన స్కూల్లోనే పేర్లు ఉంటున్నాయి ఆయన స్కూల్లోనే పాస్ అయిపోతున్నారు ఇదేమిటి అని అడిగే నాధుడు లేడు ఉన్న ఎంఈఓ పట్టించుకున్న పాపాన పోడు ప్రైవేటు స్కూల్స్ కు ప్రత్యక్షంగా పరోక్షంగా ఇలాంటి సహకారం చేయబట్టే ప్రభుత్వ స్కూలు ఇలా తయారవుతున్నాయి



పర్మిషన్ లేకుండా ఆయన స్కూల్లోనే బుక్కులు అమ్ముతుంటారు అధిక ఫీజులు తీసుకుంటాడు అధికారుల అండదండతో ఆయన స్కూలు మాత్రం నడుస్తూనే ఉంటుంది తక్షణమే ప్రాథమిక పాఠశాలలో తనిఖీ నిర్వహించి గుర్తింపు రద్దుచేసి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పిల్లలు చదివే విధంగా చర్యలు చేపట్టాలని నిర్లక్ష్యం చేస్తున్న : ఎం ఈ ఓ ను సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ స్పందించాలని చెప్పేసి డిమాండ్ చేస్తా ఉన్నాం.

## ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ జన్మదిన వేడుకలు

**భూపాలపల్లి, నేటిధాత్రి :**
జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పిలుపు మేరకు అర్బన్ అధ్యక్షులు శ్యామల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ 123వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషేధర్ రెడ్డి హాజరై శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం భారతీయ జనతా పార్టీ కార్యాలయం ఆవరణంలో మొక్క నాటడం జరిగింది ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా మొక్కలు నాటడం జరిగింది శ్యాం ప్రసాద్ ముఖర్జీ ప్రముఖ జాతీయవాద నేతలలో ముఖ్యుడని భారతీయ జనస్థానం స్థాపించి ఆధునిక హిందుత్వం హిందూ జాతీయ వాదాన్ని ప్రగాఢంగా విశ్వసించాడు వారి యొక్క జయంతి సందర్భంగా మొక్కలు నాటడం చాలా సంతోషకరమైనటువంటి విషయమని



మొక్క నాటడం ద్వారా భావిత్వరాలకు వృక్ష సంపదను అందించడమే కాకుండా పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చునని ఈ యొక్క మొక్కలు నాటే కార్యక్రమం చేయడం చాలా సంతోషకరమైన విషయం అని ఆయన అన్నారు..
ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు బట్టు రవి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పోలసాని తిరుపతిరావు బీజేవైఎం జిల్లా అధ్యక్షులు శశి కుమార్ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సత్యవతి అర్బన్ ప్రధాన కార్యదర్శి తమ్మి రామ్ రెడ్డి అర్బన్ ఉపాధ్యక్షులు కోరే సుధాకర్ ఊరేటి మునీందర్గ జిల్లా నాయకులు కొమురయ్య భాస్కరరావు వేణు రావు బీజేవైఎం నాయకులు సయ్యద్ గాలిఫ్ శంకర్ రాజు అర్బన్ నాయకులు సేనపతి ఎర్ర రాకేష్ రెడ్డి సునీల్ తదితరులున్నారు.

## మన భగీరథ్ కార్డియాక్ కేర్ సెంటర్, అధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం



**మంగపేట, నేటిధాత్రి :**
తేదీ 07.07.2024 న మంగపేట మండలం రాజుపేట మరియు చుట్టు పక్కల గ్రామ ప్రజల ఆరోగ్య సంక్షేమం కోసం భగీరథ్ కార్డియాక్ కేర్ సెంటర్, హన్మకొండ వారి అధ్వర్యంలో జెడ్‌పిహెచ్ఎస్ రాజుపేట నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడును. ఈ క్యాంప్‌లో గుండె కి సంబంధించిన అన్నీ రకాల పరీక్షలు మరియు రక్త పరీక్షలు,చిన్న పిల్లలకి మరియు పెద్దవారికి ఇసిజి పరీక్షలు కూడా ఉచితంగా చేయబడును .దయచేసి సదవకాశాన్ని ప్రజలు వినయోగించుకోగలరు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

- కూచన్ పల్లి గ్రామాన్ని ఆకస్మిక తనిఖీ...
- ప్రతి శుక్రవారం డ్రైడే గా పాటించాలి....
- మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు...

**కొల్చారం (మెదక్), నేటిధాత్రి:**
మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండలంలోని కూచన్ పల్లి గ్రామాన్ని శనివారం జిల్లా అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో వాడలను ,అంగన్వాడీ కేంద్రాలను, మురికి కాలువలు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సిసి రోడ్లను మురికి కాలువను పరిశుభ్రంగా ఉంచాలని , నీరు నిల్వకుండా ఉండాలని, పిచ్చి మొక్కలు తొలగించాలని, పాడుబడిన బావులను, కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లను తొలగించాలని, ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలని, అంగన్వాడీలో పిల్లలకు, బాలింతలకు పౌష్టికరమైన ఆహారాన్ని అందించాలన్నారు. మలేరియా, డెంగీ ,టైఫాయిడ్ లాంటి సీజనల్ వ్యాధులు పొంచి ఉండే ప్రమాదం ఉన్నందున అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరీక్షలు జరిపించాలని అన్నారు. వ్యక్తిగత పరిసరాల శుభ్రత పాటించాలని కాచి



చల్లార్చిన నీటి మాత్రమే తాగాలని తెలిపారు. ప్రజల్లో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు.
అల్పాహారం వేడి చేసిన భోజనం తీసుకోవాలన్నారు. నిలువ చేసిన పదార్థాలు బయట తినుబండాలకు దూరంగా ఉండి ప్రజల ఆరోగ్యాన్ని రక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీజెవైఎమ్ మండలశాఖ ఆధ్వర్యంలో డిప్యూటీ తహశీల్దార్‌కి వినతిపత్రం అందజేత

**రామడుగు, నేటిధాత్రి:**
కరీంనగర్ జిల్లా రామడుగు మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని తొందరగా ప్రారంభించాలని భారతీయ జనతా యువ మోర్చా మండల శాఖ అధ్యక్షులు దుర్శెట్టి రమేష్ ఆధ్వర్యంలో డిప్యూటీ తహశీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అనేక గ్రామాలకు ప్రధాన రహదారైన రామడుగు మండల కేంద్రంలోని పాత బ్రిడ్జి గత సంవత్సరం వర్ష కాలంలో పూర్తిగా కుంగిపోయిందని, నూతన బ్రిడ్జి పూర్తి చేసి ఐదు సంవత్సరాలు అవుతుందని ఐనకానీ ఇంకా నూతన బ్రిడ్జి ప్రారంభించలేదని పాత బ్రిడ్జి పూర్తిగా శిథిలావస్థకు చేరిందని వెంటనే నూతన బ్రిడ్జిని ప్రారంభించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో



మండల ప్రధాన కార్యదర్శులు పోచంపెల్లి నరేష్, పురేళ్ల శ్రీకాంత్ గౌడ్, యువమోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడవెల్లి రామ్, యువమోర్చా మండల ప్రధాన కార్యదర్శులు ఎడవెల్లి లక్ష్మణ్, దయ్యాల రాజు, మండల ఉపాధ్యక్షులు బండారి శ్రీనివాస్, సామల చందు, మండల కోశాధికారి మార్కొండ అనిల్, బూత్ కమిటీ అధ్యక్షులు కడారి శ్రీనివాస్, వేముల శ్రీనివాస్, సీనియర్ నాయకులు బొజ్జ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## దేవభూమిలో వరదబీభత్సం

- కొండచరియలు విరిగి ఇద్దరు మృతి
- హైదరాబాద్‌కు చెందిన వారిగా గుర్తింపు

**డెస్క్, నేటిధాత్రి :** దేవభూమిగా పేరొందిన ఉత్తరాఖండ్‌ను వర్షాలు ముంచెత్తుతున్నాయి. దీంతో పలు చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. చమోలీ జిల్లాలో చోటుచేసుకున్న ఘటనలో హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు యాత్రికులు మృతిచెందినట్లు అక్కడి పోలీసులు వెల్లడించారు. కర్ణప్రయాగ, గౌచర్ మధ్యలోని బద్రీనాథ్ నేషనల్ హైవేపై శనివారం ఈ ప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాద్‌కు చెందిన నిర్మల్ షాహీ (36), సత్యనారాయణ (50) బద్రీనాథ్ ఆలయాన్ని దర్శించుకుని బైక్‌పై తిరిగొస్తుండగా.. మార్గమధ్యంలో కొండచరియలు విరిగి వారిపై పడ్డాయి. దీంతో వారిద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాలను శిథిలాల నుంచి బయటకు తీసి పోస్ట్‌మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. భారీ వర్షాల కారణంగా ఉత్తరాఖండ్ వ్యాప్తంగా ప్రధాన నదులన్నీ ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. అటు కొండచరియలు విరిగిపడటంతో బద్రీనాథ్ నేషనల్ హైవే పలు చోట్ల ధ్వంసమై రాకపోకలు నిలిచిపోయాయి. రుద్రప్రయాగ్-కేదార్‌నాథ్ జాతీయ రహదారిపై కూడా రాకపోకలను నిలిచాయి. శని, ఆదివారాల్లోనూ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేశారు. ముందజాగ్రత్త చర్యగా రుద్రప్రయాగ్‌లో అన్ని స్కూళ్లకు నేడు సెలవు ప్రకటించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
07-07-2024 ఆదివారం

# షకీల్‌కు నివాళులు అర్పించిన ఎంపీ ఈటల రాజేందర్



ఈటల రాజేందర్ కుటుంబ సభ్యులను పరామర్శించి పార్థీవ దేవాన్ని వీక్షించి నివాళులర్పించినాడు

**వీణవంక, నేటిధాత్రి :**
వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన షకిల్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఈరోజు నిమ్స్ హాస్పిటల్‌లో మరణించగా గతంలో హుజురాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేసిన సమయంలో అధికారంలో ఉన్న సమయంలో ఈటల రాజేందర్‌కి అనుచరుడుగా చల్లూరు వీణవంక మండల గ్రామాల్లో ప్రాతినిధ్యం వహించి ముస్లిం సోదరులను ఏకం చేసి ఈటెల రాజేందర్ గారికి అనుచరుడుగా పేరు తెచ్చుకున్న షకీల్ ఈరోజు ఉదయం నిమ్స్ హాస్పిటల్లో చనిపోయినట్లు తెలవగానే ఎంపీ





# ప్రభుత్వాలు మారిన.. మారని గిరిజన విద్యార్థుల తలరాత

## మాకు పాఠశాల ఎక్కడ...! చిన్నారుల ఆరోపణలు..

- ఆరు సంవత్సరాల గా చెట్ల కింద విద్యాబోధన
- ప్రభుత్వాలు మారిన మారని గిరిజన విద్యార్థుల తలరాత
- చెట్ల కింద తరగతి గదులు
- వంట మనిషి ఇల్లు పాఠశాలగా మారిన వైనం
- కనువిప్పు కలగని అధికారులు
- వానొచ్చిన ఎండ వచ్చిన చెట్లే తమకు పాఠశాల
- శిథిలావస్థలో పాఠశాల భవనం

**నెక్కొండ, నేటిధాత్రి :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మెరుగైన విద్య అందించాలని దృపథంతో నాటి కెసిఆర్ ప్రభుత్వం బాల బాలికలకు మైనార్టీ, బీసీ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, ల ద్వారా వసతితో పాటు నాణ్యమైన విద్యను అందించుటకు పలు హాస్టలను ఏర్పాటు చేసి విద్యను అందించ సాగింది. కానీ నెక్కొండ మండలం లోని కూతవేటు దూరంలో ఉన్న గొల్లపల్లి గ్రామ పరిధిలోని గేటు పల్లిలో ఉన్న ప్రైమరీ స్కూల్ ను పట్టించుకోకపోవడం స్థానిక విద్యార్థులకు ఇబ్బందిగా మారింది. గొల్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గేటుపల్లి లో ప్రైమరీ ప్రభుత్వ పాఠశాల పురాతనంగా ఉండేది గత రెండు సంవత్సరాల క్రితం శిథిలావస్థకు గురై తరగతి గదులలో ఉన్న విద్యార్థులపై స్లాప్ పెచ్చులు పడడంతో నాటి ఉపాధ్యాయులు పలుసార్లు ఉన్నత అధికారులకు సమాచారం అందించిన ఎలాంటి ఉపయోగం లేకుండా పోయింది దిక్కుతోచని పరిస్థితుల్లో ఆ పాఠశాల లో వంట మనిషిగా పనిచేస్తున్న వ్యక్తి తన ఇంట్లో ఆరుబయట చెట్ల కింద విద్య బోధన చేసేందుకు సహకరించగా నేటి వరకు కూడా అదే చెట్టు కింద వానొచ్చిన ఎండొచ్చినా ఏడు సంవత్సరాల నుండి గిరిజన విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. గేటుపల్లి మరియు చుట్టుపక్కల తండాల నుండి నిరుపేద విద్యార్థులు ఇక్కడ విద్యను అభ్యసించడానికి వస్తుండేవారని కానీ ఉన్న పాఠశాల శిథిలావస్థకు గురై సంవత్సరాలు గడుస్తున్న పట్టించుకోకపోవడంతో తమ పిల్లలను ప్రైవేటు పాఠశాల లకు పంపలేక ప్రభుత్వ పాఠశాలలో వసతులు లేక వారి చదువు అర్ధాంతరంగా ముగుస్తుందని గేటు పల్లి మరియు చుట్టుపక్క తండావాసులు వాపోతున్నారు. అంతేకాక ఎన్ని ప్రభుత్వాలు మారిన తమ స్కూలును పట్టించుకోవడంలేదని ఇకనైనా స్థానిక నాయకులు మరియు ఉన్నత అధికారులు స్పందించి తమ పాఠశాలను పునర్నిర్మాణం చేసి తమ పిల్లల చదువుకు తోడ్పడాలని ప్రాధేయ పడుతున్నారు.

### ప్రభుత్వాలు మారిన మారని గిరిజన విద్యార్థుల తలరాత..

గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వాలు మారిన తమ గ్రామంలో సరైన పాఠశాల లేదని తమ పిల్లలు చదువుకోవాలంటే రెండు కిలోమీటర్ల దూరం వెళ్లవలసి వస్తుందని చిన్న చిన్న పిల్లలు కావడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని గత పాలకులకు పలుసార్లు విన్నవించుకున్నామని కానీ ఎలాంటి ఉపయోగం లేదని ఇకనైనా స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవ తీసుకొని పాఠశాల పునర్నిర్మాణం చేసి గిరిజన విద్యార్థుల తలరాతలు మార్చాలని స్థానికులు వేడుకుంటున్నారు.

### వంట మనిషి సలిమా బి....

గొల్లపల్లి గ్రామంలోని గేటుపల్లికి చెందిన ప్రైమరీ పాఠశాల శిథిలావస్థకు గెలవడంతో అదే పాఠశాలలో వంట మనిషిగా పనిచేస్తున్న ఎండి సలీమా బి సహృదయంతో స్పందించి తమ ఇల్లును పాఠశాలగా చేసి ఆరు సంవత్సరాల నుండి తమ ఇంటి ముందు ఉన్న వరండాలో మరియు చెట్ల కింద విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని పలుసార్లు ఉన్నత అధికారులు వచ్చి వెళ్తున్నారే తప్ప విద్యార్థులకు పాఠశాల ఏర్పాటు చేయడం లేదని విద్యార్థులు చిన్నపిల్లలు కావడంతో మూత్ర విసర్జన చేసుకోవడం వంటి సమస్యలు ఉన్నాయని ఇకనైనా వెంటనే స్పందించి గిరిజన విద్యార్థులైన విద్యార్థులకు వెంటనే పాఠశాల ఏర్పాటు చేయాలని వంట మనిషి ఎండి సలీమా బి అన్నారు.



# ఐకమత్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలి

**➤ఏ టి.యు.డబ్ల్యూ.జె.ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టు అధ్యక్షులు ఎండి. సాజిద్ పాష**

**నేటిధాత్రి, వరంగల్ తూర్పు :**
ఉమ్మడి వరంగల్ జిల్లా ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల అధ్యక్షులు మహమ్మద్ సాజిద్ పాషా ఆధ్వర్యంలో శుక్రవారం గ్రీన్ బావర్చి హోటల్లో వరంగల్ ఈస్ట్ మైనార్టీ ముస్లిం జర్నలిస్టులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉర్దూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు చర్చకు వచ్చాయి. అనంతరం టి.యు. డబ్ల్యూ.జె.ఎఫ్ అధ్యక్షులు సాజిద్ మాట్లాడుతూ.. ఇలాంటి సమావేశాల వల్ల పరస్పరం ఒకరికి ఒకరు సలహాలు సూచనలు చేసుకుంటూ ఐకమత్యంగా ముందుకు వెళ్ళినట్లయితే సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టి.యు.డబ్ల్యూ.జె.ఎఫ్



జనరల్ సెక్రెటరీ ఏం ఏ. నయిం, ట్రెజరర్ మహమ్మద్ అమీర్, సలహాదారులు ఇస్మాయిల్ జాబి, ఉప అధ్యక్షులు మహమ్మద్ అక్రం, యండి మునవర్, జాయింట్ సెక్రెటరీ ఫిరోజ్ ఖాన్, రియాజుద్దీన్, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు ఎండి నయీమ్ పాష, సీనియర్ జర్నలిస్టులు హుస్సేన్ పాషా, అక్తర్ హుస్సేన్, ఎండి మోయిన్, ఫతే ఉల్లా బేగ్, సాదిక్ హుస్సేన్, ఎండి అమీర్, సిరాజుద్దీన్, కార్యవర్గ సభ్యులు ఎండి ముబాషీర్, ఎండి బషీర్, ఎండి బాబర్, ఎండి మోమిన్, ఎండి మాజీద్, ఎండి ఫిరోజ్, ఖాదర్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ 123వ జయంతి వేడుక

**శాయంపేట, నేటిధాత్రి:**
శాయంపేట మండల కేంద్రంలో భారతీయ జన సంఘ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ 123వ జయంతి సందర్భంగా మండల కోఆర్డినేటర్ నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూల మాలవేసి నివాళు లర్పించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ భారతదేశం యొక్క ఐక్యత మరియు సమగ్రత కోసం తన జీవితమంతా అంకితం చేసిన ఆదర్శ వ్యక్తి హిందూ జాతీయ వాదమే లక్ష్యంగా జనసంఘ్ పార్టీని స్థాపించి అఖండ భారత నిర్మాణం కోసం తన ప్రాణాలను సైతం అర్పించిన మహోన్నతమైన వ్యక్తి శ్యాంప్రసాద్ ముఖర్జీ, దేశంలోని పౌరులందరికీ ఇతని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఓబీసీ మెర్చజిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కొత్తపెల్లి శ్రీకాంత్ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కానుగుల నాగరాజు సీనియర్ నాయకుడు బాసని విద్యాసాగర్ వనం దేవరాజ్ భూత్ అధ్యక్షులు కోమటి రాజ శేఖర్ పాల్గొన్నారు.



# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు



**హన్మకొండ/దామెర, నేటిధాత్రి :**
దేశ తొలి దళిత ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు దామెర మండలంలోని పులుకుర్తి గ్రామంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల మురళి మాదిగ, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దండు రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సమావేశాని కి ముఖ్య అతిథిగా తాజా మాజీ సర్పంచ్ గోవిందు అశోక్ పాల్గొని మాట్లాడుతూ అణగారిన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన సంఘసంస్కర్త, స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని పేర్కొన్నారు. దళిత ఉద్యమా లకు ఆద్యుడిగా ఉన్న జగ్జీవన్1935లో దళితులకు దేవాలయా లలో ప్రవేశం గూర్చి తిరుగుబాటు చేసిన వ్యక్తి అని తెలిపారు. సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి జైలు పాలయ్యాడని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ సొసైటీ డైరెక్టర్ ఈదునూరి సంతోష స్వామి, గోవిందు ఆదామ్, కుంటమల్ల రాజు, అక్కేశ్వరపు నగేష్, డాక్టర్ రాంబాబు, పాముల రమేష్ వర్మ ,ముంద్రాతి బిక్షపతి, ఓని నవీన్, పాముల రాజు, అక్కెపెల్లి సతీష్, గోవిందు బాబు, మహేష్, కొప్పుల లక్ష్మయ్య, విజయవర్ధన్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ పాఠశాల లో ఘనంగా వనమహోత్సవ వేడుకలు

**నర్సంపేట (టౌన్), నేటిధాత్రి :**
తెలంగాణలో ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం సందర్భంగా పట్టణం లోని బాలాజీ విద్యా సంస్థల్లో భాగమైన అక్షర ద స్కూల్, ద్వారకపేట్ రోడ్‌లో గల బిట్స్ స్కూల్ లో వన మహోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని చిన్నారులు ఆకుపచ్చని వేషధారణలో గ్రీన్ డే వాతావరణం సంతరించుకుంది. పాఠశాల ప్రాంగణంలో బాలాజీ సంస్థల చైర్మెన్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి మెక్కలు నాటిన అనంతరం మాట్లాడుతూ మానవాళికి అటవీ సంపద ఎంతో అవసరం వుందని వృక్షో రక్షిత రక్షిత: మొక్కలను పెట్టి మనం వాటిని సంరక్షిస్తే అవి మనల్ని సంరక్షిస్తాయని అన్నారు. దీంతో ఆరోగ్యం బాగావుండాలంటే మొక్కలకు ఎంతో ప్రాధాన్యత వుందని, ప్రతి ఒక్కరూ కూడా తన ఇంటి వద్ద మొక్కలు నాటి సంరక్షణ చేయాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల ప్రిన్సిపల్ ఆర్. జ్యోతి గౌడ్ మాట్లాడుతూ కాలుష్యాన్నీ నిర్మూలించాలంటే ప్రతి ఒక్కరూ ఒక్క మొక్క నాటి సంరక్షణ చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమములో బాలాజీ విద్యా సంస్థల ట్రెజరర్ వనజ, సెక్రటరీ డాక్టర్ రాజేశ్వర్ రెడ్డి సిఏఓ సురేష్ ఉపాధ్యాయ బృదం, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.



# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి నిర్వహించిన అంబేద్కర్ సంక్షేమ సంఘం

**మంచిర్యాల, నేటిధాత్రి :**
మంచిర్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ గారి 39వ వర్ధంతి ని పురస్కరించుకొని అంబేద్కర్ సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా ఆధ్వర్యంలో పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు అదేవిధంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ ఈ దేశ స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న సమరయోధుడని గొప్ప సంఘసంస్కర్త రాజకీయ వేత్త ఇతను బీహార్ లోని చందన అర్రం అనే గ్రామంలో 1908 ఏప్రిల్ 5వ తేదీన జన్మించి, అంటరాని తనం కుల వివక్ష పై పోరాటం చేస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అందించిన భారత రాజ్యాంగంలోని ఫలాలను ఆర్థిక సామాజికంగా దళితులకు అందే విధంగా కృషి చేశాడని తెలిపారు. గత నాలుగు దశాబ్దాలుగా మంత్రి పెదవులను చేపట్టి అదేవిధంగా దళిత వర్గానికి చెందిన బాబు జగ్జీవన్ రామ్ భారత దేశ తొలి ఉప ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహించారని కొనియాడారు, ఈ కార్యక్రమంలో జి వెంకటేష్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మెంబర్, డాక్టర్ శరత్ బాబు, దుర్గ స్వామి, పాల్తెపు శంకర్, గొడిసెల దశరథం, చుంచు శంకర్ వర్మ, గొడిసెల రాజారాం, కుంటాల శంకర్, మోతే పోచం, సిరికొండ బోస్, గడ్డం సత్యం,లు పాల్గొన్నారు.



# ఘనంగా బాబు జగ్జీవన్ వర్ధంతి




**పరకాల, నేటిధాత్రి :**
పట్టణంలోని బస్టాండ్ కూడలిలో బాబు జగజీవన్ వర్ధంతిని పురస్కరించుకొని విగ్రహ కమిటీ అధ్యక్షులు బొచ్చు అనంతరావు ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేయడం జరిగింది. ఈ కార్యకమానికి ముఖ్య అతిథులుగా ఒంటేరు సాంబయ్య మాజీ ఎంపీటీసీ,ఈర్ల చిన్ని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,శనిగిరపు సమ్మన్న మాజీ సర్పంచ్ నార్లపూర్,కోడెపాక రాజన్న, మడికొండ కుమార్,సాంబయ్య,మాణిక్యమ్మ, చెర్లపెల్లి రాధమ్మ,సింగిల్ విండో డైరెక్టర్ పాల్గొన్నారు.

# రిలే నిరాహార దీక్ష చేస్తున్న సింగరేణి కార్మికులు

**కార్మికులకు దండలు వేసి దీక్షను ప్రారంభించిన కొరిమి రాజ్ కుమార్**

**భూపాలపల్లి, నేటిధాత్రి :**
కేంద్ర ప్రభుత్వం సింగరేణి బొగ్గు గనుల వేలం వేయడాన్ని నిరసిస్తూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ ఏఐటీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో జిఎం కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరుగుతుంది ఈ దీక్షను ఏఐటీయూసీ ప్రాధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ కార్మికులకు దండాలు వేస్తూ దీక్షలను ప్రారంభించారు. మొదటి రోజులో భాగంగా భూపాలపల్లి ఏరియా కేటీకే వన్ ఇంక్లైన్ ఫిట్ కమిటీ నాయకులు కార్మికులు దీక్షలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా జిఎం కార్యాలయాల ముందు రిలే దీక్షలను నిర్వహిస్తున్నారు. ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగినటువంటి సింగరేణినీ ఈ తెలంగాణ ప్రాంతంలో కనుమరుగు చేసేందుకు బిజెపి కుట్రలు చేస్తుందని అన్నారు.సింగరేణి జోలికి వస్తే సహించేది లేదని వెంటనే సింగరేణిలో బొగ్గును వెలికి తీసే ప్రక్రియ సింగరేణికి ఇవ్వాలని వేలం వేయవద్దని అన్నారు,సింగరేణి నీ కాపాడుకోవడం కోసం పలు దఫాలుగా ఉద్యమాలు కొనసాగిస్తామని అవసరమైతే తెలంగాణ బంద్ కు కూడా పిలుపునిస్తామని వారు ఈ సందర్భంగా తెలియజేశారు.దానికోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా తమ వంతు బాధ్యతగా నిలబడాలని వారు కోరారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ, బొగ్గు గనుల శాఖమంత్రి కిషన్ రెడ్డి వేలంపాట నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే భవిష్యత్తులో సింగరేణి గని కార్మికుల సమ్మె చేపట్టడానికి కూడా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మోడీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రామగుండంకు వచ్చినప్పుడు ప్రైవేటీకరణకు మేము వ్యతిరేకమని దొంగ హామీలు ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, గురిజేపల్లి సుధాకర్ రెడ్డి, విజేందర్, చంద్రమౌళి జి శ్రీనివాస్ క్యాథరాజు సతీష్ సుమారు వందమంది కార్మికులు పాల్గొన్నారు.



# సిర్సపల్లిలో విద్యార్థులకు స్టీల్ ప్లేట్ల పంపిణీ



**హుజురాబాద్ నేటిధాత్రి:**
హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో గల డిపెప్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 24 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేసేందుకు స్టీల్ ప్లేట్లను ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్(రిటైర్డ్ టీచర్) పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ చక్రధర్ చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీరామ్ చక్రధర్ మధురమ్మ ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలను విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు బాగా చదివి భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసేలాగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ కోయల్ కార్ దుర్గాజి విద్యార్థులు పాల్గొన్నరు.

# నేతన్నల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

**- నేత పరిశ్రమ యజమానులు, ఆసాములు, కార్మికులతో సమావేశంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సిరిసిల్ల, (నేటిధాత్రి):**
రాజన్న సిరిసిల్ల జిల్లాలోని నేతన్నల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామనిహా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. సిరిసిల్ల పవర్ లూం సమస్యలపై చర్చించేందుకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో పరిశ్రమ యజమానులు, ఆసాములు,





కార్మికులతో శనివారం సమావేశం చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై పరిశ్రమలో నెలకొన్న సమస్యలు, కార్మికులకు ఉపాధి, భవిషత్ కార్యాచరణ పై కాటన్, పాలిస్టర్, సైజింగ్, కార్మిక సంఘాల నాయకుల అభిప్రాయాలు తీసుకున్నారు. పవర్లూమ్ పరిశ్రమకు విద్యుత్ సబ్సిడీ ఇవ్వాలని, పాత బకాయిలు మాఫీ చేయాలని, బతుకమ్మ చీరల బకాయిలు విడుదల చేయాలని, కామన్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని, క్లాత్ ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టాలని, యువతకు ఆధునిక టెక్నాలజీ పై శిక్షణ ఇప్పించాలని, సబ్సిడీ పై ఆధునిక పవర్ లూం యంత్రాలు ఇవ్వాలని, యారన్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని, బకాయి ఉన్న విద్యుత్ బిల్లులు మాఫీ చేయాలని, నూతన క్లాత్ ఉత్పత్తుల ఆర్డర్లు ప్రభుత్వం ఇవ్వాలని వారు కోరారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు, నేత కార్మికుల సమస్యలపై చర్చించిన అంశాలు అన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, పరిశ్రమలో వచ్చిన సమస్యలు పరిష్కరిస్తామని, త్వరలో మరో సమావేశం ఏర్పాటు చేసి భవిషత్ కార్యాచరణ నిర్ణయిస్తామని తెలిపారు. పరిశ్రమను యథావిధిగా కొనసాగించాలని కోరారు.

ఈ సమావేశంలో చేనేత జౌళి శాఖ ఆర్ డీడీ రాఘవరావు, ఏడీ సాగర్, పరిశ్రమ యజమానులు, ఆసాములు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్యామ ప్రసాద్ ముఖర్జీ బాటలో నడవాలి

♦ చెన్నమనేని వికాస్ రావ్



**చందుర్తి, నేటిధాత్రి:** భారతీయ జనసంగ్ వ్యవస్థాపకులు శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా చందుర్తి మండలకేంద్రంలో బీజేపీ వేములవాడ నియోజకవర్గం అభ్యర్థి డాక్టర్ చెన్నమనేని వికాస్ మొక్కను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత శ్యామ ప్రసాద్ ముఖర్జీ బాటలో నడవాలని, కుటుంబంతో పాటు దేశాన్ని కూడా పరిరక్షించాలని, వారి సేవలు ఇప్పటికీ సమాజాన్ని ఏ విధంగా ప్రభావితం చేస్తున్నాయో వివరించారు. రానున్న స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, మండల అధ్యక్షులు పొంచెట్టి రాకేష్, ప్రధాన కార్యదర్శులు చింతకుంట గంగాధర్, చిర్రం తిరుపతి, నాయకులు పెరుక గంగరాజు, రాంరెడ్డి వెంకట్ రెడ్డి, వంకాయల కార్తీక్, బందెల వెంకటేష్, ఆది రవి, అంబాల శ్రీకాంత్, గడికొప్పుల జీవన్, మొకిలే విజేందర్, బోరుగాయ తిరుపతి, సాన జలందర్, పెరుక రంజిత్, ఎల్లల తిరుపతి రెడ్డి, నేతికుంట బాలరాజు, బొంబోతుల ప్రశాంత్, మరుపాక దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని పిలుపు మేరకు చెట్లు నాటిన బిజెపి నాయకులు



**నిజాంపేట, నేటిధాత్రి:** భారత ప్రధాని నరేంద్ర మోడీ ఏక్ దేశ్ మే విధాన్ దో ప్రధాన్ నహి చలిగా అని నినాదాన్ని శ్యాం ప్రసాద్ ముఖర్జీ బీజేపీ వ్యవస్థాపకులు జయంతి సందర్భంగా పిలుపునిచ్చారు.. ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలో బిజెపి నాయకులు కార్యకర్తలు సుమారు 50 చెట్లు నాటడం జరిగిందని బిజెపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్ర శేఖర్, బూత్ అధ్యక్షుడు గరిగంటి బాబు, మేకల రమేష్, ఆముదరాజు, సిద్ధరాంరెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా: కే కేశవరావు



**కూకట్పల్లి, నేటిధాత్రి:** తెలంగాణ ప్రభుత్వ సలహా దారుగా కె. కేశవరావు ఈరోజు నియమితుల య్యారు. కేబినెట్ హోదాతో పబ్లిక్ అఫైర్స్ సలహాదారుగా ఆయన్ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఇటీవల కేకే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరారు. అనంతరం ఆయన తన రాజ్యసభ సభ్య త్వానికి కూడా రాజీనామా చేశారు. ఈ నేపథ్య ంలో కెకె ను సలహాదారుగా రేవంత్ ప్రభుత్వం నియ మించింది.

# ప్రైవేట్ పాఠశాలల బస్సుల తనిఖీలు

♦ నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తే చర్యలు తప్పవు.

♦ ఎస్సై పరమేశ్



**నర్సంపేట, నేటిధాత్రి:** దుగ్గొండి మండల కేంద్రంలోని ఆధర్శ వాణి హై స్కూల్, రేకంపెల్లిలోని లిటిల్ ఫ్లవర్ ప్రైవేట్ పాఠశాలలకు చెందిన బస్సులను దుగ్గొండి ఎస్సై పరమేశ్ శనివారం తనిఖీలు నిర్వహించా రు. ఆ యా బస్సులకు చెందిన ఆర్సి కార్డులు, ఇన్స్యూరెన్స్, పొల్యూషన్ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు పరిశీలన చేసినట్లు ఎస్సై తెలిపారు. అలాగే ఆధర్శవాణి హై స్కూల్ కు చెందిన 6 బస్సులు, లిటిల్ ఫ్లవర్ స్కూల్ కు చెందిన 1 బస్సుల పిట్ నెట్ పరిశీలన చేశామన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు డ్రైవర్ సెల్ ఫోన్ మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. పాఠశాలల డ్రైవర్లు విద్యార్థుల భవిష్యత్ పట్ల నిత్యం అప్రమత్తంగా ఉండాలని ఎస్సై పరమేశ్ సూచించారు. ఈ తనిఖీల్లో ఆధర్శవాణి హై స్కూల్ చైర్మన్ రవి, లిటిల్ ఫ్లవర్ పాఠశాల చైర్మన్ విజేందర్ ఉన్నారు.

# కాలువ నరసయ్య ఐదో వర్ధంతి ఘన నివాళులు



**మంచిర్యాల, నేటిధాత్రి:** శనివారం రోజున హైదరాబాద్ శేర్లింగం పల్లిలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర వ్యవస్థాపకులు స్వర్గీయులు కాలువ నరసన్న యాదవ్ ఐదవ వర్ధంతి వేడుకలని రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ బేరి రామచందర్ యాదవ్ లు చిత్రపటానికి పూలమాల లు వేసి ఘనంగా నివాళులు అర్పించ డం జరిగింది. డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ మాట్లాడుతూ కాలువ నరసన్న యాదవ్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, యాదవ ముద్దుబిడ్డ, అన్నా అంటే నేనున్నా అంటూ వచ్చి ఆపదలో ఆదుకునే గొప్ప మనసున్న మనిషి కాలువ నరసన్న యాదవ్ తెలంగాణ రాష్ట్ర గొల్ల కురుమల అభ్యున్నతి కోసం ఊపిరి ఉన్నంతవరకు పని చేసి ఎన్నో సహకార సంఘాలు స్థాపించి ఆ సంఘాలన్నింటినీ ఐక్యం చేసిన గొప్ప మహానుభావుడు అని ఈరోజు కరీంనగర్ లో స్థాపించిన అఖిల భారత యాదవ సంఘం అధ్యక్షులు మాజీ సర్పంచ్ గుంద్ర రాజన్న యాదవ్ కి కరీంనగర్ జిల్లా గొల్ల కురుమల అందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు మధు యాదవ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఆవుల రాజన్న యాదవ్, రమేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, యాదవ సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్సీ బ్యాగ్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి



**కూకట్పల్లి, నేటిధాత్రి:** ప్రభుత్వరంగ సంస్థల్లో ఎస్సీ బ్యాక్ లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలనీ జాతీయ ఎస్సీ కమిషన్ మెంబెర్ కు వినతి పత్రం ఇచ్చిన కర్కనాగరాజు శనివారం రోజు గ్రేటర్ హైదరా బాద్ అల్ ఇండియా అంబేద్కర్ యువ జన సంగం (ఏఐఏవై యస్) అధ్య క్షులు కర్కనాగరాజు జాతీయ ఎస్సీ కమిషన్ మెంబెర్ వాడే పల్లి రాంచందర్ ను మర్యాద పూర్వకం గా జూబ్లీహిల్స్ లో ఉన్న యన్సీపీసీ గెస్ట్ హౌస్లో కలిసి వారికి ప్రభుత్వరంగ సం స్థల్లో ఎస్సీ బ్యాక్లాగ్ పోస్ట్ లను స్పెషల్ రిక్రూట్మెంట్ ద్వారా వెంటనే భర్తీ చే యాలనీ వినతి పత్రం అందజేసారు. ప్రభుత్వరంగ సంస్థ లైన హెచ్ఏల్, బిచ్ఈల్, ఓడిఎఫ్, బీడీల్, మిదాని, ఈ సీఐల్, యన్ ఫ్సి, తదితర సంస్థ ల్లో రో స్టర్ ప్రకారం ఎస్సీ ఎస్టీ పదోన్నతుల్లో ప్రమోషన్స్, గ్రేడ్ వన్ ఆఫీ సర్స్ పోస్టు ఎస్సీ కార్మికులకు ఇవ్వడంలో యాజ మాన్యలు జాప్యం చేస్తున్నాయి అని కమిషన్ మెంబెర్ కు వివరించారు. అ నంతరం వారు మాట్లాడుతు త్వర లో నే అన్ని ప్రభుత్వం రంగ సంస్థల షయజమాన్యాలతో మాట్లాడి సమస్యల ను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అల్ ఇండియా అంబేద్క ర్ యువజనసంగం రాష్ట్ర అధ్యక్షులు కాడారం వినయకుమార్, ఉపాధ్యక్షులు బేగరీరాజు, కోశాధికారి బాపనపల్లి ప్రమోదుకుమార్, కార్యదర్శి అప్పల రాజు, పుణ్య భానుప్రకాష్, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శులు శాత్తిరి వినయకుమార్, సదామహేష్, కమల్, కర్కమహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మండలంలో దోమల నివారణకు చర్యలు తీసుకోని అధికారులు



**కారేపల్లి నేటిధాత్రి:** రాష్ట్రం వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నందున ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలోని గ్రామాల్లో గడ్డి పిచ్చి మొక్కలు మురుగు గుంటల్లో నీరు చేరి దోమలు విస్తృతంగా తయారై య్యేపరిస్తితి నెలకొంటోంది ఇప్పటి వరకు గ్రామాల్లో మురుగు గుంటల్లో బ్లిచింగ్ పౌడర్ చల్లక దోమల మందు పిచికారి చేయాక దోమలు విస్తరించి ప్రజలను దోమకాటు కు బలి చేస్తూ డెంగీ మలేరియ బోదకాలు అనేక విషజ్వరాలు వచ్చే అవకాశం ఉందని దోమల నివారణకు ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోని గ్రామాల్లో బ్లిచింగ్ ను చల్లి దోమల మందు పిచికారి చేసి దోమల నివారణకు ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామాల్లోని ప్రజలు తెలుపు తున్నారు.

# ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ఘనంగా వనమహోత్సవం

▶▶ ప్రతి విద్యార్థి మొక్కలను పెంచే బాధ్యత తీసుకోవాలి

▶▶ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సంతోష్



**పరకాల నేటిధాత్రి:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ప్రోగ్రాం అధికారి ఓదెలు వాలంటీర్లు మరియు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళ్లతో వన మహోత్సవ కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.సంతోష్ కుమార్ చేతిలో మీదుగా ప్రారంభించడం జరిగింది. ప్రిన్సిపల్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒక్కొక్కరు నాటి దానిని పెంచే బాధ్యత తీసుకోవాల ని దాని ద్వారా భవిష్యత్తులో తరతరాలకు వారిని కాపాడి జీవన సమతుల్యాన్ని రక్షించిన వారమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళ్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

♦ మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి డి .వెంకటేశ్వర్ రావు





**జైపూర్, నేటిధాత్రి:** మంచిర్యాల జిల్లా జైపూర్ మండల లోని కుందారం మరియు ఎల్క%శీ%టి గ్రామ పంచాయతీలను శనివారం రోజున మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి డి.వెంకటేశ్వర రావు మొబైల్ ఆఫ్ ఇన్స్పెక్షన్ లో భాగంగా సందర్శించ డం జరిగింది. గ్రామాలలో నిర్వహి స్తున్న పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించి ప్రతీ ఇంటి నుండి పొడి చెత్త మరియు తడి చెత్త ను సేకరించి గ్రామ పంచాయతీల ట్రాక్టర్ ల ద్వారా సేనిగ్రేషన్ షెడ్ కు తరలించాలని సూచించారు. గ్రామంలో ఎక్కడ కూడా ప్లాస్టిక్ వ్యర్థాలు కనబడకుండా పరిశు భ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. రాబోతున్న వర్షాకాల దృశ్య మురికి గుంతలు, కలువలు, మడుగులలో ఇలా నీరు నిల్వకాకుండా జాగ్రత్తగా వహించాలని, నీరు నిల్వ అవటం వల్ల దోమలు, ఈగల బెడద పెరిగి ప్రజలు విషజ్వరాల బారినపడటం జరుగుతుందని అశ్రద్ధ చేయకూడదని గ్రామ పంచాయతీల కార్యదర్శులకు సూచించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అపుడే ఆరోగ్యాలు బాగుంటాయని తెలిపారు. కంపోస్టు ఎరువుల తయారీ విధానం పరిశీలించి తగు సూచనలు చేశారు. గ్రామాలలోని నర్సరీలలో మొక్కలకు ప్రతీ రోజూ నీరు అందించాలని సూచించారు. అనంతరం రికార్డులు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి డి.వెంకటేశ్వర రావు, జైపూర్ మండల పంచాయితి అధికారి శ్రీపతి బాపు రావు, కుందారం పంచాయితి కార్యదర్శి విష్ణువర్ధన్, ఎల్కంటి గ్రామ పంచాయతీ కార్యదర్శి స్నిగ్ధ, పారిశుద్ధ్య కార్మికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాబూ జగ్జీవన్ రామ్ సేవలు మరవలేవి

▶▶ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్



**సిరిసిల్ల (నేటిధాత్రి):** అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన వ్యక్తి మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ అని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ కొనియాడారు. బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చొప్పదండి ప్రకాష్ మాట్లాడుతూ స్వతంత్ర్య సమరయోధుడిగా, కేంద్రమంత్రిగా, దేశ ఉపప్రధానిగా సుదీర్ఘకాలం 50 సంవత్సరాల పాటు పార్లమెంటేరియన్ గా పనిచేసి అట్టడుగు వర్గాల వారికి అనేక సేవలు అందించారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగుల సత్యనారాయణ గౌడ్, సంగీతం శ్రీనివాస్, మ్యాన ప్రసాద్, సూరదేవరాజు, గడ్డం నరసయ్య, గోనె ఎల్లప్ప, నేరెళ్ళ శ్రీకాంత్ గౌడ్, హామత్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై నరికి, వేల కోట్లు దోచుకున్న వారు మహనీయులా

▶▶ ప్రజల కోసం ప్రాణాలు కోల్పోయిన శ్రీపదరావు ఎల్లప్పుడు మహనీయుడే.

▶▶ తీర్మానం చేసి శ్రీ పద విగ్రహాన్ని ఏర్పాటు చేసిన విషయం నీకు తెలుసా.

▶▶ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు, లేదంటే నాలుక చీరేస్తాం, మహిళ జాతి సిగ్గుపడుతుంది.

▶▶ టిఆర్ఎస్ మహిళా నాయకురాలి పై మండిపడ్డ కాంగ్రెస్ మహిళా విభాగం.



♦ పత్రికా సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు.

**మహాదేవపూర్, నేటిధాత్రి:** శ్రీపదరావు ముమ్మాటికి మహనీయుడే,నని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు నేటికీ వారి జయంతిని చట్టసభల్లో తీర్మానించి ప్రభుత్వ అధికారికంగా శ్రీ పద జయంతిని వేడుకలను ఏర్పాటు చేయడం జరుగుతుంది చేయడం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే శ్రీ పద మహనీయుడుగా ప్రజల కోసం ప్రాణాలు అర్పించిన వ్యక్తి అని చరిత్ర చెబుతుంది. కానీ రోడ్డుపై నరికి ప్రాజెక్టుల్లో వేలకోట్ల రూపాలను దూచుకున్న వారు మహనీయులు ఏలా అవుతారు వారి ట్రస్టుల పేరుతో కార్యక్రమాలు చేస్తే మహనీయులుగా గుర్తింపు ఎలా వస్తుందని మహిళా కాంగ్రెస్ నాయకులు అన్నారు. శనివారం రోజు మహదేవ్పూర్ ప్రెస్ క్లబ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం పత్రిక సమావేశం ఏర్పాటు చేసి, టిఆర్ఎస్ మహిళా నాయకురాలు గీతాబాయి స్వర్గీయ శ్రీపాదరావు విగ్రహంపై చేసిన కామెంట్ ను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు గీతాబాయి ఈరోజు రాజకీయంగా ప్రజల్లోకి వచ్చి మాట్లాడుతుందంటే ఆ ఘనత కాంగ్రెస్ పార్టీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆశీర్వాదమే అన్న విషయం మర్చిపోయిందని, మహనీయులు అంటే గీతా బాయ్ ఆలోచనలు మేడిగడ్డ అన్నారం కన్నెపల్లి పంప్ హౌస్ ల వేలకోట్ల రూపాలు దోచుకుని పుట్ట లింగమ్మ ట్రస్టు ఏర్పాటు చేసి మోసాలకు పాల్పడిన వారు మహనీయులుగా కనబడుతున్నారని, ప్రజల కోసం ప్రాణ త్యాగం చేసిన స్వర్గీయ శ్రీపాదరావు మాత్రం మహనీయులుగా కనిపించకపోవడం నియోజకవర్గ ప్రజలు ఇప్పటికే పలుమార్లు సమాధానం చెప్పారన్న విషయం, గీతా బాయ్ గుర్తుపెట్టుకోవాలని అన్నారు. రాజకీయంగా కాంగ్రెస్ పార్టీ గీతాబాయిని పోషించిందన్న విషయం ఆమెకు తెలుసు అని కానీ కాంగ్రెస్ పార్టీ పేరు తీయండి వారికి నిద్రబట్టే విధంగా లేదని, నిద్రమత్తులో పిచ్చిపిచ్చి మాటలు వాడడం మానుకోవాలని హితవు పలికారు. పుట్ట లింగమ్మ విగ్రహం పెట్టలేదని గీతా బాయ్ మనస్థాపానికి గురై అవగాహన లేని మాటలు మాట్లాడుతుందని, గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు పుట్ట మధుకు చెప్పుల దండ వేస్తానని చెప్పింది నువ్వు కాదా, అని గుర్తు చేస్తూ పూటకు ఒక పార్టీ మారి నూటికి వచ్చినట్లు మాట్లాడితే ఆడ జాతి సిగ్గుతో తలదించుకునే పరిస్థితి వస్తుందని, చిల్లర మాటలతో రాజకీయం చేసే గీతా బాయ్ టిఆర్ఎస్ పార్టీ ఈరోజు రాష్ట్రంలోనే కనుమరుగు అయిందన్న విషయం తెలుసుకోవాలని, నువ్వు చేసిన స్వర్గీయ శ్రీపదరావు నియోజకవర్గ ప్రజల కోసం ప్రాణాలు అర్పించి, ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయినటువంటి వ్యక్తి అలాంటి వ్యక్తిపై మాట్లాడి అర్హత నీకు లేదని అన్నారు. అసెంబ్లీ తోపాటు చట్టసభల్లో కూడా స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపదరావు సేవలను అభివర్ణించిన సందర్భాలు నేటికీ రికార్డు లో ఉన్నాయని, ఉమ్మడి రాష్ట్రంలో కూడా శ్రీపదరావును మహనీయుడుగా గుర్తించిన విషయం బిఆర్ఎస్ పార్టీ నాయకులు గీతా బాయ్ కూడా గుర్తుపెట్టుకోవాలని హితవు పలికారు. పిచ్చోళ్ళ మాటలు విని ప్రెస్ మీట్ లు పెట్టి మహనీయులను అవమానం చేసే పద్ధతిని మార్చుకోవాలని, మంథని మారుమూల ప్రాంతాల్లో మంచినీరు, పాఠశాల, వైద్యం, రవాణా, రోడ్లు ,బిర్జులు, ఇండ్లు లేనివారికి ఇళ్లను కేటాయించిన మహనీయుడు స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాద రావు అన్న విషయం గుర్తుపెట్టుకోవాలని అన్నారు. మహనీయుడైన శ్రీపద రావు పై మరొక్కసారి పిచ్చివాగుడు వాగుతే మహిళా అని చూడకుండా నాలుక చీరేస్తామని, ఘాటుగా సమాధానం ఇచ్చారు. మంథని నియోజకవర్గం ఏ చరిత్ర గురించి మాట్లాడుతున్నావ్ వాస్తవానికి మంథని చరిత్రను హత్య ప్రాంతంగా చేసిన ఘనత నీ పుట్ట మధుకర్ ది కాదా అందుకే నువ్వు చరిత్ర గురించి మాట్లాడుతున్నావు, మహనీయుల చరిత్ర గురించి నీకు తెలవదు అది ప్రజల మనసులో నుండి వారి పనులను చిరస్మరణీయంగా ప్రజలు తమ మనసుల్లో ఉంచుకొని అలాంటి వారి విగ్రహాలు పెట్టడానికి మహనీయుని చరిత్ర అంటారు అన్న విషయం నీకు తెలువది, అందుకే నువ్వు హత్యాకాండ చరిత్ర జపం పడుతున్నావు, పద్ధతి మార్చుకోకుంటే లేకుంటే నీకు పట్టుకొచ్చి మా నాయకుని చరిత్ర చెప్పే విధంగా చేస్తామని కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు ఘాటుగా వార్నింగ్ ఇచ్చారు. ఈ సమావేశంలో, మహదేవపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు బందెల సత్యమ్మ, తాజా మాజీ ఎంపీపీ రాణిబాయ్, మాజీ జెడ్పిటిసి గుడాల అరుణ, రాష్ట్ర మహిళా విభాగం సెక్రటరీ అంగోత్ సుగుణ, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి అనుబాక సుజాత, కాటారం మండల అధ్యక్షురాలు జాడి మహేశ్వరి, మండల మహిళా నాయకురాలు కుంభం పద్మ, అయితే శకుంతల, ఉన్నారు

# డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

▸▸ బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య




**సిరిసిల్ల(నేటి ధాత్రి):** సిరిసిల్ల బి.ఆర్.ఎస్ పార్టీ తెలంగాణ భవన్ లో వర్ధంతి వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం అని తోట ఆగయ్య పేర్కొన్నారు. బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు ఈ తరానికి ఒక స్ఫూర్తిగా నిలిచయాని కొనియాడారు. జగ్జీవన్ రామ్ ఒక గొప్ప సంఘసంస్కర్త, రాజకీయవేత్త సమాజంలో అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం కులరహిత సమాజం కోసం పోరాడిన ఒక గొప్ప పోరాట యోధుడు అని అన్నారు.. వారు ఎంపీగా కేంద్ర మంత్రిగా దేశ ఉప ప్రధానిగా దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.. రానున్న రోజుల్లో వారి ఆలోచన స్ఫూర్తిగా తీసుకొని పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలను నిత్యం స్మరించుకునే విధంగా సిరిసిల్ల శాసన సభ్యులు మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ప్రత్యేక చొరవతో సిరిసిల్ల నియోజకవర్గంలోని జిల్లెళ్ళ గ్రామములో ప్రతిష్టాత్మకంగా నిర్మించి ప్రారంభించిన వ్యవసాయ కళాశాలను డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ పేరుతో నెలకొల్పడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షులు న్యాలకొండ అరుణ,పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, కుంబాల మల్లారెడ్డి, గజభింకార్ రాజన్న,మాజీ ఎంపీపీ చెంద్రయ్య, సత్తార్, సత్యనాయణ,కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# అఖండ శక్తి స్వరూపిణి వరాలవారాహి

- సప్తమాతృకల్లో ఐదవ శక్తి లలితాంబిక సేనాపతి
- రాక్షస సంహారంలో దండనాయకి,, నమ్మినవారికి అండ దండల దేవత
- నేటి నుంచి అమ్మవారి గుప్త నవరాత్రుల పూజలుప్రారంభం,

**రామాయంపేట (మెదక్), నేటిధాత్రి:** అఖండ తేజోవతి అమూల్య శక్తి స్వరూపిణి సప్తమాతృకల్లో ఐదవ శక్తి అయిన వారాహి మాత శత్రు సంహారం యుద్ధ విద్యలకు పంట సంపదలకు ధైర్య సాహసాలకు ఆత్మవిశ్వాసానికి సిరి సంపదలకు మనో సంపదకు దివ్య శక్తులను ఇచ్చి భక్తులను ఎల్లప్పుడూ కాపాడే అమృత స్వరూపిణి వారాహి మాత భూ మండలాన్ని పెకలించి తనది అంటూ ఈరన్నాక్షుడు ముల్లోకాలను అతలంకుతలం చేస్తుంటే శ్రీ మహావిష్ణువు వరాహ రూపం ధరించి రాక్షసుడు సంవరించినప్పుడు అనంతరం ఆగ్ర వేషాలతో ఉన్న వరాహమూర్తిని శాంత పరచడానికి లక్ష్మీదేవి వారాహి రూపొందించి ఆయన వక్షస్థలంలో వెలిసిన అంతలో వరాహమూర్తి శాంతించి లోకాలకు ఆరాధ్యమూర్తిగా మారాడు లలిత మాత బండా సూర యుద్ధంలో ఆదిశక్తి సప్తమాతృకలను జనింప చేసింది అందులో ఐదో రూపం వారాహి శక్తిగా వెలువడమే కాకుండా లలితాంబ మాతకు దండనాయకి అనగా సేనాపతిగా యుద్ధంలో రాక్షసులను సంహరించి విజయం చేకూర్చడంలో ప్రధాన పాత్ర వహించింది వారాహి సేనాపతిగా లలితాంబిక విశ్వానికి ఆనందాలను అందించారు క్షేత్రపాలికిగా వారణాసిలో పర్యటించి భక్తులను కాపాడుతుందని కాశీఖండంలో తెలపడమే కాకుండా ప్రతి ఒక్కరు దర్శించుకుని వస్తారు ఆమెను ఉదయం తర్వాత ఎవరు కూడా దర్శించే అవకాశం ఉండదు మరియు రాత్రి తెల్లవారుజామున పూజ నిర్వహించడం జరుగుతుంది నేటి నుంచి తొమ్మిది రోజులపాటు అమ్మవారి నవరాత్రులు ప్రారంభమవుతున్నాయి మాత్రమే ఇనవరాత్రులు గుప్తంగా రహస్యంగా రాతి తెల్లవారుజామున శక్తి సమర్థులకు ఆత్మవిశ్వాసానికి సిరి సంపదలకు కోర్టు వివాదాలకు భూగాదాలకు అమ్మవారు విజయం చేకొస్తుంది నేటి నుంచి 15 తారీకు వరకు అమ్మవారి నవరాత్రులు నిర్వహించుకుంటున్నాం వారాహి మాత కృపతో ఆయురారోగ్యాలు విజయాన్ని అందిస్తుందని భక్తుల ప్రగాఢ నమ్మకం ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వారాహి మాత పూజలు చేసి వారాహి వాహనంతో విజయం సాధించడం అమ్మవారి నవరాత్రులను



ఆయన పూజ నిర్వహిస్తాం కనిపిస్తున్నది

# ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంకులో ఘనంగా జెండా ఆవిష్కరణ



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:** సహకార సంఘం ద్వారా సకాలంలో రైతులకు రుణాలు, ఎరువులు రాయితీపై అందజేస్తున్నామని సహకార సంఘం అధ్యక్షులు మాడెమోని నర్సింలు అన్నారు. శనివారం అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని పురస్కరించుకొని జడ్చర్ల నియోజకవర్గం నవాబుపేట మండల కేంద్రంలోని యన్మన్ గండ్ల పీఏసీఎస్ కార్యాలయంలో జెండావిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఏసీఎస్ ద్వారా ఎంతో మంది రైతులు, చిరువ్యాపారులకు రుణాలు అందజేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే మండల వ్యాప్తంగా రైతులకు కోట్లాది రూపాయల రుణాలు అందజేశామన్నారు. కార్యక్రమంలో కో-ఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్లు కే. ప్రతాప్,కే. శశిధర్ రెడ్డి, ఆర్. వెంకటేష్, అంకం ఆంజనేయులు, ఎం.కృష్ణయ్య, మాజీ సర్పంచ్ గోపాల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కాట్రాల లో వర్షం కోసం ప్రజల పూజలు అభిషేకాలు

- శివాలయంలో అభిషేకం హనుమంతునికి బిల్వాభిషేకం



**రామాయంపేట (మెదక్) నేటిధాత్రి:** వర్షాకాలం మొదలై నెల గడిచిపోతున్న వర్షాలు కురవకపోవడం వ్యవసాయంపై ఆధారపడిన రామాయంపేట మండలంలో ప్రజలు అయోమయానికి గురవుతున్నారు కాలం పై నమ్మకం లేక చివరకు దేవుడే దిక్కని భక్తితో శివాలయాల్లో హనుమంతునికి బిల్వాభిషేకం నిర్వహించిన సంఘటన రామాయంపేట మండలంలోని కాట్రాల గ్రామంలో చోటు చేసుకున్నది వివరాలు కెళ్తే కాట్రియాల గ్రామంలోని పెద్దలు సమావేశం నిర్వహించి గ్రామంలోని శివాలయంలో నీటితో శివలింగంపై అభిషేకం నిర్వహించారు హనుమంతునికి బిల్వాభిషేకం ఈ సందర్భంగా అన్ని వర్గాల ప్రజలు చేశారు ఊరేగింపుగా దేవాలయానికి వెళ్లి వానలు కురిసి పంటలు పండాలని భక్తి పూర్వకంగా కోరుకున్నారు మాజీ సర్పంచ్ మైలారం శ్యామ్ గ్రామ పెద్దలు శ్యామ్ రెడ్డి కొప్పుల వెంకటరాజ్యం కొత్త రాజేందర్ గుప్తా చాకలి శ్యాములు గొల్లశ్రీశైలం మహేందర్ రెడ్డి కంది మల్లారెడ్డి శ్రీశైలం రెడ్డి కుమార్ నాగరాజు పెద్ద ఎత్తున ప్రజలు యువకులు మహిళలు పాల్గొన్నారు

# జూలై 9న బంజారాల సాంప్రదాయ సీత్లా భవాని వేడుకలు

▸▸ తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో బంజారాలకు చోటు కల్పించాలి

▸▸ బంజారా సంఘం జిల్లా అధ్యక్షులు గుగులోత్ సురేష్ నాయక్



**సిరిసిల్ల, (నేటిధాత్రి):** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం ప్రెస్ క్లబ్ లో బంజారా సంఘం ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి మీడియా సమావేశంలో బంజారా సంఘం నాయకులతో కలిసి సురేష్ నాయక్ మాట్లాడుతూ బంజారాల ఐక్యతలో భాగంగా గత కొన్ని సంవత్సరాలుగా రాజన్న సిరిసిల్ల జిల్లా బంజారా సోదరులు జిల్లా వ్యాప్తంగా ఒకేరోజు సీత్లా భవాని వేడుకలు నిర్వహిస్తూ బంజారాల ఐక్యతను చాటుకున్నామన్నారు. అలాగే ఈ సంవత్సరం కూడా ఈనెల జూలై 9 మంగళవారం అందరం కలిసి నిర్వహించుకుందామని పిలుపునివ్వడం జరిగిందన్నారు. అంతే కాకుండా ప్రస్తుత కాంగ్రెస్ గవర్నమెంట్ అధికారంలోకి రావడానికి బంజారాల మద్దతు సంపూర్ణంగా ఇవ్వడం జరిగింది కానీ మంత్రివర్గంలో చోటు కల్పించకపోవడం, భవిష్యత్తులో మంత్రి విస్తరణలో బంజారాలకు చోటు కల్పించాలని కోరడమైనది. ఇట్టి కార్యక్రమంలో బంజారా సంఘం మీడియా అధ్యక్షులు రాజు నాయక్, సీతా నాయక్, ప్రభు నాయక్, కళ్యాణ్ నాయక్, ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షులు దేవయ్య నాయక్, రాము నాయక్, రమేష్ నాయక్, శ్రీనివాస్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన జిల్లా కోఆర్డినేటర్ మధుకర్





**తంగళ్ళపల్లి, నేటిదాత్రి:** తంగళ్ళపల్లి మండలం టెక్స్టైల్ పార్క్ గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గడ్డం మధుకర్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను క్వార్టర్స్ లోతన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ నేతన్న నేసిన లడితో మంత్రి సురేఖని సన్మానించారు ఈ సందర్భంగా మంత్రి సురేఖ గడ్డం మధుకర్ని శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ కి మధుకర్ అభినందనలు తెలిపారు

# పేద విద్యార్థులను చదువులకు దూరం చేస్తున్న ప్రభుత్వాలు

**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** పేద విద్యార్థులను ప్రభుత్వాలు చదువులకు దూరం చేస్తున్నాయని తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు, న్యాయవాది మోతె రాజలింగు అన్నారు. శనివారం రామకృష్ణాపూర్ పట్టణంలో సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... పేద విద్యార్థులను చదువులకు దూరం చేయాలనే ఉద్దేశంతోనే కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తూ, ప్రభుత్వ విద్యా సంస్థలను నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. బలహీనవర్గాల విద్యార్థులకు ఫీజు బకాయిలు చెల్లించడం లేదని, హాస్టల్లో విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచడం లేదన్నారు. ప్రైవేట్ యూనివర్సిటీలను తీసుకొచ్చి, ప్రభుత్వ యూనివర్సిటీల్లో పేద విద్యార్థులు చదవకుండా దూరం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



# దళిత జాతి మణిరత్నం బాబు జగజీవన్ రామ్

- బడుగు బలహీన వర్గాలదళిత జాతిలో మణిరత్నం గా బాబు జగజీవన్ రామ్..
- ప్రపంచంలోనే ఖ్యాతి గడించిన ఆశాజ్యోతి.

నాయకుడు బైరం కుమార్ మాట్లాడుతూ మా దళిత జాతిలో పుట్టిన ఆశాజ్యోతి ఆణిముత్యం జగజీవన్ రామ్ అన్నారు. ఆయన అన్ని వర్గాల కోసం పోరాటం చేయడమే కాకుండా దేశ చరిత్ర తమ జాతి కోసం అహర్నిశలు కృషి చేశారని ఆయన అన్నారు ఆయన కూతురు మీరా కుమారి పార్లమెంట్లో తెలంగాణ ఏర్పాటులో స్పీకర్ గా ఉండి ఎంతో



**రామాయంపేట (మెదక్) నేటిధాత్రి:** బాబు జగ్జీవన్ రామ్ ప్రపంచంలోనే ఖ్యాతి గడించిన ఆశాజ్యోతి రామాయంపేట కాంగ్రెస్ నాయకుల ఘన నివాళి రామాయంపేట మాజీ ఎంపీపీ కాంగ్రెస్ నాయకుడు యేసు గారి రమేష్ రెడ్డి అన్నారు ఆయన బాబు జగజీవన్ రామ్33వ వర్ధంతి సందర్భంగా మెదక్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన నివాళి కార్యక్రమంలో మాట్లాడుతూ దళిత జాతిలో పుట్టి దేశ స్థాయిలో అన్ని వర్గాల కోసం పోరాటం చేసిన మహాయోధుడని ఆయన అన్నారు అంబేద్కర్ సంఘం కాంగ్రెస్ సహకారంతో తెలంగాణ రావడానికి ముఖ్యకారకులు అయ్యారన్నారు. వారి కుటుంబానికి తెలంగాణ ప్రజలు ఎంతో రుణపడి ఉన్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి సుప్రభాత రావు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏసు గారి రమేష్ రెడ్డి. అల్లాడి వెంకటి. కంభంపాటి విప్లవ కుమార్. దోమకొండ యాదగిరి. కుమార్ సాగర్. బైరం కుమార్. రొయ్యల పోచయ్య. రేవెల్లి వినయ్ సాగర్. తాకి స్వామి. ఎర్రగుల్ల రమేష్. తొండవల్లి యాదగిరి. తదితరులు పాల్గొన్నారు.

# మల్లక్కపేట గ్రామంలో వనమహోత్సవ కార్యక్రమం

**పరకాల, నేటిధాత్రి:** తెలంగాణలో ప్రభుత్వం చేపట్టిన 75వ వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా హన్మకొండ జిల్లా మల్లక్కపేట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు, గ్రామపంచాయతీ సిబ్బంది తో కలిసి మొక్కలను నాటడం జరిగింది. కాలుష్యాన్నీ నిర్మూలించాలంటే ప్రతి ఒక్కరూ ఒక్క మొక్క నాటే కార్యక్రమన్ని తమ బాధ్యతగా తీసుకోవాలని మన మనుగడకు మొక్కలే ఆయువులని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, అంగన్వాడీ టీచర్ లు,ఆయాలు,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ధిక్కార స్వరం దాస్యం ప్రణయ్ భాస్కర్

▸▸ నగరంలో ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం, రక్తదాన శిబిరం, పండ్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించిన ఆప్తులు.



**హనుమకొండ జిల్లా, నేటిధాత్రి:** ప్రణయన్న అంటే పిలిచే పేరు మాత్రమే కాదు జీవితాంతం తలచే జ్ఞాపకంగా తలచుకుంటున్న నా కుటుంబ సభ్యులకు జీవితాంతం ఋణపడి ఉంటాను. ఆయన ఏకైక రాజకీయ వారసుడిగా గర్విస్తూ, తన ఆశయాలను ముందుకు తీసుకుపోవడంలో నాకు అందివచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకుంటాను. యువనేత జీ.డబ్ల్యూ.ఎం.సి 60వ డివిజన్ కార్పొరేటర్ డా.దాస్యం అభినవ్ భాస్కర్ వెల్లడి. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత స్వర్గీయ దాస్యం ప్రణయ్ భాస్కర్ వర్ధంతి, జయంతి వేడుకలు నగరంలోని అభిమానులు, ఆప్తుల నడుమ అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆయన సతీమణి సబిత భాస్కర్, కుమారుడు కార్పొరేటర్ డా.దాస్యం అభినవ్ భాస్కర్ ఇతర కుటుంబ సభ్యులు పాల్గొని తమ నివాసంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సుబేదారి ప్రణయ్ మార్గ్ లో వడ్డేపల్లి గ్రామ పెద్దలు, ప్రజలు, యువతతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం 31వ డివిజన్ శాయంపేటలో ప్రభుత్వ పాఠశాలలో ప్రణయన్న యాదిలో ఐదుగురు విద్యార్థినులకు 40వేల విలువగల సైకిళ్లను అభినవ్ భాస్కర్ అందించి వారిని ఉద్దేశించి ప్రసంగించారు. రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న బ్లడ్ క్యాంపును సందర్శించి రక్త దాతలను అభినందించి, సర్టిఫికెట్లు అందించారు. ప్రణయ్ భాస్కర్ ప్రస్థానంపై యువ రచయిత, బిఆర్ఎస్వి నేత పిన్నింటి విజయ్ కుమార్ రాసిన " జన హృదయ నేత ప్రణయ భాస్కరుడు" అనే శీర్షికన రాసిన వ్యాసాన్ని ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. హనుమకొండ చౌరస్తాలో అన్నదానం, కుమార్పల్లి మార్కెట్లో అల్పాహారం కార్యక్రమంలో అభినవ్ పాల్గొని ప్రజలకు వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకవైపు ప్రజా, కార్మిక నేతగా అనునిత్యం ప్రజల్లో అంటూ ప్రజా బంధువుగా పేరొందిన ప్రణయన్న మరోవైపు ఆంధ్రా రాష్ట్రంలో తెలంగాణ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రిగా తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయం పట్ల " అనాడు అసెంబ్లీ వేదికగా జై తెలంగాణ అని గర్జించి " తన పదవి త్యాగానికి సిద్ధపడి మలిదశ ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచిన మహానేత బిడ్డగా నేను గర్విస్తున్నాననీ ఆయన అన్నారు. ఇంత గొప్పగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన ప్రణయన్న కుటుంబ సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.







ఆరోగ్య ధాత్రి
7-07-2024
ఆదివారం

# ఏది మంచి? ఏది చెడు?



పిండిపదార్థాలు ఆరోగ్యకరమైన పోషకాలే! శక్తిని సమకూర్చే శక్తి భాండాగారాలే! అయినా బరువు పెరుగుతామనే భయంతో తినడానికి వెనకాడుతూ ఉంటాం. అయితే ఏ పిండిపదార్థాలు మంచివో, ఏవి చెడ్డవో తెలుసుకుని మసలుకోవాలి.

పిండిపదార్థాలు ప్రధాన పోషకాలు. మనం రోజూ తీసుకునే ఆహారంలో 70% పిండిపదార్థాలే ఉంటాయి. జీర్ణవ్యవస్థ పిండిపదార్థాలను గ్లూకోజ్‌గా మారుస్తుంది. శరీరం ఈ గ్లూకోజ్‌ను కణజాలం, కణాలు, అవయవాల శక్తి కోసం వినియోగిస్తుంది. అత్యంత ముఖ్యమైన, కీలకమైన పిండిపదార్థం గ్లూకోజ్. జీవరాశులన్నీ శక్తి కోసం వాడుకునే సులువైన చక్కెర (మోనోశాఖరైడ్) ఇది. పిండిపదార్థాలు శరీర బరువును కచ్చితంగా పెంచుతాయి. అయితే అనవసరమైన చెడు పిండిపదార్థాలు ఎక్కువగా తీసుకుంటూ, అవసరమైన మంచి పిండిపదార్థాలను పరిమితంగా తీసుకునేవారికి ఈ సమస్య సహజం. కాబట్టి వాటిలో ఏవి మంచి, ఏవి చెడు? అనే విషయం మీద అవగాహన ఏర్పరుచుకోవాలి.

**పిండిపదార్థాలు లోపిస్తే?**

పిండిపదార్థాలు లోపిస్తే ఆ లోపం ఈ లక్షణాల ద్వారా బయల్పడుతుంది. అవేంటంటే....

నీరసం- నోటి దుర్వాసన

మలబద్ధకం

వాంతులు

తలనొప్పిజి

పోషకలోపం

**మంచి పిండిపదార్థాలు (కాంప్లెక్స్ కార్బ్స్)**

వీటిలోని రసాయన రూపం, పీచులను జీర్ణం చేసుకోవడానికి శరీరం ఎక్కువ శక్తిని ఖర్చుచేయవలసివస్తుంది. వీటి నుంచి అందే శక్తి శరీరానికి ఎక్కువ సమయంపాటు ఉపయోగపడుతుంది. మంచి పిండిపదార్థాలలో....

పోషకాలు, పీచు ఎక్కువ

గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువ

తక్కువ క్యాలరీలతోనే కడుపు నిండుతుంది

శరీరం శక్తిని ఖర్చు చేసుకునే వేగం (మెటబాలిజం) పెరుగుతుంది.

పొట్టు తీయని గోధుమలతో తయారైన బ్రెడ్, రొట్టెలు, తృణధాన్యాలు, ఆకుపచ్చని కూరగాయలు, చిలకడదుంపలు, తాజా పళ్లు ఈ కోవకు చెందినవి.

**చెడు పిండిపదార్థాలు (సింపుల్ కార్బొహైడ్రేట్స్)**

ఇవన్నీ పొట్టు తీసి, పాలిష్ చేసిన పదార్థాలు. వీటిలో సహజసిద్ధ పోషకాలు, పీచు తక్కువ. చెడు పిండిపదార్థాల్లో....

పీచు, పోషకాలు అతి స్వల్పం

గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువ

క్యాలరీలు కొవ్వుగా మారతాయి

అత్యధిక గ్లూకోజ్ స్థాయులు (నీరసం తెప్పిస్తాయి)

చాక్లెట్లు, తీపి పదార్థాలు, తీపి జోడించిన తృణధాన్యాలు, సోడాలు, శీతల పానీయాలు, పొట్టు తీసిన పిండ్లు ఈ కోవకు చెందినవి.

**మేలురకం పిండిపదార్థాలు వీటిలో...**

ఓట్స్‌తో తయారైన బిస్కెట్లు, నారింజ రసం, యాపిల్, కేరట్లు, టమేటాలు, ఎండుద్రాక్ష, ద్రాక్ష, అరటిపండ్లు

ఓట్‌మీల్: ఎక్కువ సమయంపాటు శక్తినిచ్చే నిలకడైన పిండిపదార్థం ఇది. నీళ్లు కలిపి తయారుచేసిన ఒక కప్పు ఓట్‌మీల్‌లో 159 క్యాలరీలు ఉంటాయి. 4 గ్రాములు పీచు, 6 గ్రాముల మాంసకృత్తులు ఉంటాయి.

యాపిల్: భోజనానికి, భోజనానికి మధ్య తీసుకోవలసిన ఈ అల్పాహార ఫలంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించే 4 గ్రాముల పీచు, పెక్టిన్‌లు ఉంటాయి. మాంసకృత్తులు పుష్కలంగా ఉండే వేరుసెనగపప్పుతో తయారయ్యే వెన్నతో కలిపి తీసుకుంటే ప్రయోజనకరం.

చిలకడదుంపలు: ఇది నిజమైన 'సూపర్ ఫుడ్'. కప్పు చిలకడదుంప ముక్కల్లో 7 గ్రాముల పీచు, అత్యధిక విటమిన్ ఎ, సిలు, 4 గ్రాముల మాంసకృత్తులు ఉంటాయి.

మినుములు: ఒక కప్పు ఉడకబెట్టిన పొట్టు తీయని మినుముల్లో 15 గ్రాముల పీచు, అంతే పరిమాణంలో మాంసకృత్తులు ఉంటాయి. ఇంత పరిమాణంలో పోషకాలు మరే పదార్థంలోనూ ఉండవు.

టమేటాలు: వీటిలో విటమిన్లు, ఖనిజలవణాలు పుష్కలం. పీచుతో పాటు లైకోపీన్ అనే యాంటీఆక్సిడెంటు కూడా వీటిలో ఉంటాయి.

## ఒక్కో రంగుకు ఒక్కో బెనిఫిట్ ఉందని తెలుసా!



ఆకర్షణీయమైన రంగులతో కూడిన పండ్లు, కూరగాయల్లో విలువైన పోషకాలుంటాయి. వాటిలో ఉండే ఫైటోకెమికల్స్‌ను బట్టి పండ్లు, కూరగాయలకు ఆయా రంగులు సమకూరతాయి. అయితే ఒక్కో రంగుకు కొన్ని నిర్దిష్టమైన ఆరోగ్య ప్రయోజనాలుంటాయి. అవేంటంటే...

ఆకుపచ్చ: ఈ రంగుతో కూడిన పండ్లు, కూరగాయలను తినడం వల్ల జీర్ణశక్తి, కాలేయ పనితీరు మెరుగవుతుంది. దంతాలు, ఎముకలు బలపడతాయి. రోగనిరోధకశక్తి కూడా పెరుగుతుంది. ఇందుకోసం సొర, బీర, బెండ కూరగాయలతో పాటు, జామ, అవకాడొ, ద్రాక్ష మొదలైన పండ్లు తినాలి.

పర్పుల్, నీలం: జ్ఞాపకశక్తి పెరుగుతుంది. గుండె, రక్తనాళాలు, మూత్రాశయాల ఆరోగ్యం మెరుగవుతుంది. ఇందుకోసం ద్రాక్ష, చిలగడదుంప, క్యాబేజీ, బీట్‌రూట్ తినాలి.

ఎరుపు: గుండె బలపడుతుంది. వ్యాధినిరోధకశక్తి పెరుగుతుంది. కణ ఉత్పత్తి పెరుగుతుంది. అ?ధిక రక్తపోటు తగ్గడంతో పాటు చర్మపు ఆరోగ్యం మెరుగవుతుంది. ఇందుకోసం రెడ్ క్యాప్సికం, టమాటా, పండు మిరప, చెర్రీ తినాలి.

పసుపు, నారింజ: కీళ్లు, కణజాలాలు, మృదులాస్థి మెరుగుపడతాయి. చర్మపు కొల్లాజెన్ వృద్ధి చెందుతుంది. ఇందుకోసం ఎల్లో క్యాప్సికం, ఆరెంజ్, ఎల్లో జుకినీ, అరటి, దోసపండు తినాలి.

తెలుపు, గోధుమ రంగు: పెద్దపేగులు, పొట్ట ఆరోగ్యం మెరుగవుతుంది. అల్సర్లు తగ్గుతాయి. అసిడిటీ అదుపులోకొస్తుంది. ఇందుకోసం వెల్లుల్లి, ఉల్లి, బంగాళాదుంపలు, చామ దుంపలు తినాలి.

## చలికాలంలో ఈ ఆహారంతో ఆరోగ్యం పదిలం



చలికాలంలో వైరల్ ఇన్ఫెక్షన్లు, దగ్గు, జలుబు వంటివి వేధిస్తుంటాయి. ఈ సీజన్‌లో అధిక కొవ్వు, అల్ట్రా ప్రాసెస్డ్ ఆహారం తీసుకుంటే ఊబకాయ ముప్పుతో పాటు పలు ఆరోగ్య సమస్యలు వెంటాడతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. చలికాలం ఆపై పండగ సీజన్‌తో స్వీట్లు సహా ఇష్టమైన వంటకాలను అధికంగా తీసుకోవడం ద్వారా అజీర్తి, మలబద్ధకం వంటి సమస్యలు ఎదురవుతాయని న్యూట్రిషన్ కన్సల్టెంట్ డాక్టర్ మేఘనా పసి పేర్కొన్నారు. ఈ కాలంలో ఇంటిలో తయారుచేసిన స్వీట్స్‌ను పరిమితంగా తీసుకుంటే మేలని చెబుతున్నారు.

ఇంట్లో తయారుచేసుకునే స్వీట్స్‌లో రిఫైన్డ్ షుగర్స్, ఆర్టిఫిషియల్‌గా జోడించే పదార్ధాలు, ప్రిజర్వేటివ్‌లు ఉండకపోవడంతో ఆరోగ్యానికి హాని కలగదు. హైడ్రోజనేటెడ్ ఆయిల్స్‌ను కూడా దూరం పెట్టినట్టవుతుంది. ఇక రిఫైన్డ్ షుగర్‌కు బదులు తాజా పండ్ల రసం, డేట్స్, తేనె, బెల్లం వంటి ఇతర ఆరోగ్యకర ప్రత్యామ్నాయాలను వాడాలని న్యూట్రిషనిస్టులు సూచిస్తున్నారు. ఓట్స్ రబ్డి, యాపిల్ ప్యాన్‌కేక్స్, లౌకి హల్వా, యాపిల్ ఖీర్, డేట్స్, నట్స్ రోల్, అంజీర్ రోల్, రాగి లడ్డు వంటి స్వీట్స్ మేలని డాక్టర్ పసి చెప్పుకొచ్చారు.

మైదాకు ప్రత్యామ్నాయంగా మిల్లెట్ ఫ్లోర్, గోధుమ పిండిని వాడాలని ఫలితంగా ఫైబర్‌తో పాటు అదనంగా ఆహారంలో విటమిన్లు, మినరల్స్‌ను జోడించవచ్చని చెబుతున్నారు. శరీరానికి అవసరమైన తక్షణ శక్తిని సమకూర్చడంతో పాటు ఆరోగ్యకర కొవ్వుల కోసం బాదం, జీడిపప్పు వంటి నట్స్ తీసుకోవాలి. పోషకాలతో కూడిన సమతులాహారాన్ని మితంగా తీసుకోవడం ద్వారా చలికాలంలో ఆరోగ్యకరంగా, రోజంతా చలాకీగా ఉండవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

## బరువు తగ్గడానికి ఇదొక సులువైన మార్గం!



మొలకెత్తిన విత్తనాల్లో పీచుపదార్థం అధికంగా ఉంటుంది. దీని వల్ల బరువు తగ్గాలనుకునేవారు ప్రతి రోజూ వీటిని తింటే మంచిది. వంద గ్రాముల మొలకెత్తిన గింజలు తింటే.. వంద కేలరీలు వస్తాయి. పైగా తిన్న ఈ ఆహారం సులువుగా జీర్ణం అవుతుంది. మొలకెత్తిన గింజల్ని సూపర్ ఫుడ్ అని పిలుస్తారు. ఇందులో ప్రొటీన్లు, విటమిన్లు, మినరల్స్ పుష్కలం.

డయాబెటిస్ ఉండే వాళ్లు వీటిని తినొచ్చు.

కడుపులో ఎలాంటి సమస్య రాదు. మన దినచర్యలో భాగం చేసుకుంటే కొవ్వుపదార్థం పెరగదు.

శరీరంలో ఉండే టాక్సిన్స్‌ను పోగొట్టే గుణం వీటికి ఉంది. దీని వల్ల కడుపు శుభ్రం అవుతుంది. ముఖ్యంగా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది.

కంటికి సంబంధించిన సమస్యలు దరిచేరవు.

వీటిలో ఉండే సి విటమిన్ ఉంటుంది. ఇది జుట్టు పెరుగుదలకు ఉపయోగపడుతుంది.

గర్భిణులు తినాల్సిన ముఖ్యమైన ఆహారం ఇది. బిడ్డకు శక్తి ఇవ్వటంతో పాటు గర్భిణి ఆరోగ్యానికెంతో మంచిది. విటమిన్- బి ఉండటం వల్ల చర్మం మృదువుగా తయారవుతుంది. యంగ్‌లుక్ ఉంటుంది.

## నీటిని ఇక తినొచ్చు.. ఆకట్టుకుంటున్న రెయిన్ డ్రాప్ కేక్..!



నీరు లేకుండా ప్రాణికోటి నిలువలేదు. అయితే ఇక నీటిని తాగడంతో పాటు తినడం కూడా కండ్లకు కట్టనుంది. జపనీస్ డెజర్ట్ ఈ అసాధారణ, సంప్రదాయేతర ఆవిష్కరణకు వేదిక కానుంది. శాస్త్ర, సాంకేతిక రంగాలే కాకుండా నోరూరించే వినూత్న రుచులకూ జపనీయులు అబ్బురపరిచే ఆవిష్కరణలకు నాంది పలుకుతున్నారు. నీటి చుక్క తరహాలో ఉండే రెయిన్‌డ్రాప్ కేక్‌ను జపనీయులు తయారుచేస్తున్నారు.

రెయిన్‌డ్రాప్ షేప్‌లో ఈ కేక్ కనిపిస్తూ నోరూరిస్తుంది. అయితే నీటితో నిండిఉండే ఈ వినూత్న కేక్ ప్రస్తుతం నెట్టింట హాట్ డిబేట్‌కు కేంద్ర బిందువైంది. ఈ రెయిన్‌డ్రాప్ కేక్‌కు జపాన్ చెఫ్‌లు వినూత్న క్రియేటివ్ టచ్ ఇస్తున్నారు. జపాన్ భాషలో మిజు షింజెన్ మోచిగా పిలిచే ది వాటర్ కేక్‌ను దక్షిణ జపనీస్ ఆల్ప్స్‌లోని కైకోమా పర్వతం నుండి సేకరించిన నీటితో తయారు చేస్తారు.

ఆల్ప్స్ నుండి వచ్చే నీరు సహజంగా అద్భుత రుచి కలిగిఉంటుందని చెబుతారు. ఈ కేక్‌లో వాడే కీలక పదార్థం జున్నును నీటితో మిక్స్ చేస్తారు. రోస్టెడ్ సోయాబీన్ ఫ్లోర్, షుగరీ సిరప్‌తో కలిపి రెయిన్‌డ్రాప్ కేక్‌ను సర్వ్ చేస్తారు. గ్లూటెన్ ఫ్రీ, లో క్యాలరీ డైట్‌ను జపాన్‌లో అధికంగా ఇష్టపడటంతో ఈ కేక్‌కు క్రేజీ డిమాండ్ నెలకొంది.

## ఖాళీ కడుపుతో వర్కవుట్స్ చేస్తే..!




ఖాళీ కడుపుతో వర్కవుట్స్ చేస్తే, కడుపు దగ్గర పేరుకునే మొండి కొవ్వు కరుగుతుందనీ, త్వరగా బరువు తగ్గవచ్చని కొందరు అనుకుంటూ ఉంటారు. కానీ దీన్లో నిజమెంత?

ఖాళీ కడుపుతో చేసే వ్యాయామాన్ని ఫాస్టెస్ట్ కార్డియో అంటారు. ఇలా వ్యాయామం చేయడం వల్ల, శరీరం మనం తీసుకున్న ఆహారం నుంచి కాకుండా తనలో పేరుకుని ఉన్న కొవ్వు, కార్బొహైడ్రేట్ల నుంచి శక్తిని సంగ్రహిస్తుందని అనుకుంటాం. కానీ నిజానికి వ్యాయామానికి ముందు సరిపడా పోషకాలు తీసుకోవడం వల్ల సమర్థంగా వ్యాయామం చేయగలగడంతో పాటు కండర నష్టాన్ని అరికట్టగలుగుతాం. అలాగే వ్యాయామం చేయడానికి సరిపడా శక్తి సమకూరి అలసిపోకుండా ఉంటాం. కాబట్టి వ్యాయమానికి 45 నిమిషాల ముందు ఒక పండు లేదా స్నాక్ తీసుకోవడం తప్పనిసరి. మరీ ముఖ్యంగా 50 ఏళ్లు పైబడిన వాళ్లు తప్పనిసరిగా వ్యాయమానికి ముందు స్నాక్ తినాలి.

ఎలాంటి ఆహారం?

బ్లాక్ కాఫీ లేదా ప్రి వర్కవుట్ కెఫిన్‌ను ప్రివర్కవుట్ డ్రింక్‌గా తీసుకోవచ్చు. కార్బ్స్ తినాలనుకుంటే యాపిల్ లేదా పాలతో పాటు ఒక అరటిపండు లేదంటే కొన్ని డ్రై ఫ్రూట్స్ తీసుకోవచ్చు. తినడానికి ఇష్టపడని వాళ్లు, గ్లూకోజ్, లేదా ఎలక్ట్రొలైట్స్ కలిగిన నీళ్లను వ్యాయామానికి ముందు, వ్యాయామం చేస్తున్నప్పుడు తాగుతూ ఉండాలి.

## ఉదయాన్నే ఖర్జూరం తింటే ఎన్ని ఉపయోగాలో..!



ఖర్జూరం బలవర్ధకమైన ఆహారమనే విషయం మనందరికీ తెలిసిందే! అయితే ఈ పండులోని పోషకాల నుంచి పరిపూర్ణ లాభం పొందాలంటే, వాటిని ఉదయాన్నే తినడం అలవాటు చేసుకోవాలి.

ఐరన్: ఖర్చూరాల్లో ఐరన్ ఎక్కువగా ఉంటుంది. అనీమియాను నివరించడంతో పాటు, శరీరంలో రక్తప్రసరణ మెరుగ్గా ఉండాలంటే ఖర్జూరాలు తింటూ ఉండాలి.

అలసట: పొద్దునే ఆవరించే అలసట, నిస్సత్తువలు దూరం కావాలంటే ఉదయాన్నే ఖర్జూరాలు తినాలి.

పోషకాలు: ఖర్జూరాల్లో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. అధిక రక్తపోటుతో బాధపడేవారికి వీటితో ఫలితం ఉంటుంది.

ఎముకలు దృఢం: ఖర్జూరాల్లో విటమిన్ సితో పాటు, మెగ్నీషియం, క్యాల్షియం, ఫాస్ఫరస్ లాంటి ఎముకల దృఢత్వానికి తోడ్పడే పోషకాలన్నీ ఉంటాయి.

చెడు కొలెస్ట్రాల్: ఖర్జూరాలు శరీరంలో చెడు కొలెస్ట్రాల్ మోతాదును తగ్గించడం ద్వారా గుండెకు రక్షణ కల్పిస్తాయి.

# సినిధాత్రి

## నాగఅశ్విన్



నెల 27న విడుదలైన 'కల్కి 2898ఏడీ'ప్రపంచవ్యాప్తంగా వసూళ్ల సునామీని సృష్టిస్తున్నది. ఈ సందర్భంగా హైదరాబాద్ శివారులో ఉన్న శంకరపల్లిలోని 'కల్కి సెట్స్‌లో దర్శకుడు నాగ్‌అశ్విన్ విలేకరులతో ముచ్చటించారు.

'కల్కి 2898 ఏడీ' ఓ గొప్ప సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చిందని అందరూ అంటున్నారు. నాలాంటి మేకర్స్ ముఖ్య ఉద్దేశం కూడా అదే. థియేటర్స్‌కి వెళ్లిన ఆడియన్స్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ పొందాలి. 'కల్కి' లాంటి సినిమాను తీసినందుకు దర్శకుడిగా గర్విస్తున్నాను. అమితాబ్, కమల్‌హాసన్, ప్రభాస్, దీపిక పదుకొనే వంటి సూపర్‌స్టార్స్‌ని డైరెక్ట్ చేయడం నా అదృష్టం' అంటూ ఆనందం వ్యక్తం చేశారు దర్శకుడు నాగఅశ్విన్. ఆయన దర్శకుడిగా గత

## పార్ట్- 2లో మరో కొత్త ప్రపంచాన్ని చూపిస్తా


తెలుగు సినిమా అంటే గుర్తొచ్చేది 'మాయాబజార్'. అది మహాభారతానికి అడాప్టేషన్. నిజానికి భారతంలో ఆ కథ లేదు. అదొక క్రియేటివ్ ఫిక్షన్. ఆ ప్రేరణతోనే 'కల్కి' తీశాను. ఈ సినిమా ద్వారా మహాభారతంలోని ఒరిజినల్ హీరోల గురించి పిల్లలు తెలుసుకుంటారనే ఉద్దేశం కూడా ఈ కథ రాసుకోవడానికి ఓ కారణం. మన కథలనే ప్రేరణగా తీసుకొని మరీ డార్క్‌గా కాకుండా అందరికీ అర్థమయ్యేలా లైట్ హార్టెడ్‌గా తీయడం జరిగింది. ముందుగా ఒక సినిమానే అనుకున్నా. కానీ కొన్ని షెడ్యూల్స్ అయ్యాక ఈ కథను రెండు గంటల్లో చెప్పలేం అనిపించింది. అందుకే పార్టులుగా చేయాలని నిర్ణయించాం. పార్ట్- 2కి సంబంధించి 20రోజుల షూటింగ్ పూర్తయింది. ఇంకా యాక్షన్, బ్యాక్ స్టోరీస్ ఇలా చాలా చేయాలి, మరో కొత్త ప్రపంచాన్ని చూపించాలి. నేను ఇంత భారీ సినిమా తీశానంటే కారణం నా నిర్మాతలే. కథకు న్యాయం చేయడానికి ఎంత ఖర్చుకైనా వారు వెనకాడలేదు. అమితాబ్, కమల్, ప్రభాస్, దీపికా లాంటి స్టార్స్ ఇందులో చేశారంటే కారణం అదే.

కల్కి ఓ భారీ ప్రయోగం. ముందుముందు ఈ కథలో చాలా పాత్రలు వస్తాయి. తొలి పార్ట్‌లో పాత్రలు, వాటి శక్తియుక్తులు అందరికీ తెలిసిపోయాయి. ఇకపై ఇంకా ఫన్‌గా ఉంటుంది. ప్రభాస్ క్యారెక్టర్ సెకండ్ పార్ట్‌లో హైలైట్‌గా ఉంటుందని చెప్పగలను. అలాగే అమితాబ్, కమల్ పాత్రలు నెక్స్ట్ లెవల్లో ఉంటాయి. ఇందులో చివరికి యాస్కిన్ ఫిలాసఫీ ప్రపంచానికి తెలియజెప్పడానికే శ్రీశ్రీగారి మహాప్రస్థానంలోని లైన్స్ చెప్పించాం. అవి బాగా సెట్ అయ్యాయి.

కల్కి సెకండ్‌పార్ట్ చాలా మ్యాసీవ్‌గా ప్లాన్ చేస్తున్నాం. కర్ణుడి పాత్ర గురించి వచ్చేవన్నీ అర్థరహితమైన విమర్శలే. కర్ణుడి పాత్ర చాలా పాజిటీవ్. దేశంలో ఆ పాత్రను ప్రేమించేవారు అధికంగా ఉన్నారు. 'కల్కి'ని రెండోసారి చూస్తేగానీ, కర్ణుడి పాత్ర గురించి క్లారిటీ రాదు. సెకండ్‌టైమ్ వర్త్ వాచ్ మూవీ ఇది.

50 ఏళ్ల వైజయంతీ సంస్థలో ఇది వన్ ఆఫ్‌ది మోస్ట్ ఎక్స్‌పెన్సీవ్ ఫిల్మ్. ఈ సినిమా ఇంతటి గొప్ప సక్సెస్ సాధించడంతో పాటు పెట్టిన పెట్టుబడి మొత్తం తిరిగి రావడంతో కొండంత భారం దిగినట్టనిపించింది. వైజయంతీలో పనిచేసిన అందరూ దాదాపుగా ఇందులో నటించారు. నాని, నవీన్ పొలిశెట్టి తప్ప. డెఫినెట్‌గా నెక్స్ పార్ట్‌లో ఎక్కడ ఛాన్స్ దొరికితే అక్కడ వాళ్లని పెట్టేస్తాను.(నవ్వుతూ). అలాగే భారతీయ సినిమా నడకను మార్చిన దర్శకులు ఆర్జీవీ, రాజమౌళి. వీరిద్దర్నీ డైరెక్ట్ చేయడం గొప్ప అనుభూతి. అర్జీవీగారిని చేయమని అడినప్పుడు.. 'నేనెందుకు?' అనడిగారు. 'కలియుగంలో మీరుండాలి' అని చెప్పాను.( నవ్వుతూ).

## రాజమౌళిపై నెట్‌ఫ్లిక్స్ డాక్యుమెంటరీ




టాలీవుడ్ దిగ్గజ దర్శకుడు ఎస్.ఎస్ రాజమౌళి గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ఎన్టీఆర్ కథానాయకుడిగా వచ్చిన స్టూడెంట్ నం1 సినిమాతో మెగాఫోన్ పట్టిన ఇతను మొదటి మూవీతోనే సూపర్ హిట్ అందుకున్నాడు. ఈ చిత్రం అనంతరం ఎన్టీఆర్‌తోనే మళ్లీ సింహాద్రి అంటూ సినిమా తీసి ఇండస్ట్రీ హిట్ కొట్టాడు. ఆ తర్వాత సై, ఛత్రపతి, విక్రమార్కుడు, యమదొంగ, మగధీర, మర్యాద రామన్న, ఈగ సినిమాలతో బ్లాక్ బస్టర్‌లు అందుకున్నాడు. 2015లో వచ్చిన బాహుబలి సినిమాతో రాజమౌళి పేరు ప్రపంచవ్యాప్తంగా వినిపించింది. ఇక బాహుబలి 2 సినిమా అయితే ఏకంగా రూ.2000 కోట్ల వరకు వసూళ్లను సాధించింది. ఈ చిత్రం అనంతరం ఆర్ఆర్ఆర్ వంటూ వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ అందుకోవడమే కాకుండా ఆస్కార్ సాధించిన తొలి తెలుగు చిత్రంగా రికార్డు సృష్టించారు. ఇదిలావుంటే జక్కన్న సినీ జీవితంపై ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్ డాక్యుమెంటరీ తీసింది. ఈ విషయాన్ని నెట్‌ఫ్లిక్స్ సోషల్ మీడియా వేదికగా స్వయంగా వెల్లడించింది. మాడర్న్ మాస్టర్స్ ఎస్.ఎస్ రాజమౌళి పేరిటా ఈ డాక్యుమెంటరీ వస్తుండగా.. ఈ చిత్రాన్ని ఆగష్టు 02 నుంచి స్ట్రీమింగ్ చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది

## యాక్షన్ సీక్వెన్స్ హైలైట్‌గా కల్యాణ్‌రామ్ 21వ చిత్రం




అగ్ర హీరో కల్యాణ్‌రామ్ శుక్రవారం జన్మదినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన 21వ చిత్రానికి సంబంధించిన కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మిస్తున్నారు. పవర్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో కల్యాణ్‌రామ్ పాత్ర నవ్యరీతిలో ఉంటుందని, ఫైర్ యాక్షన్ ఎపిసోడ్ హైలైట్‌గా నిలుస్తుందని చిత్ర బృందం పేర్కొంది. పోస్టర్‌లో కల్యాణ్‌రామ్ ఇంటెన్స్ లుక్‌తో కనిపిస్తున్నారు. విజయశాంతి ఐపీఎస్ అధికారి పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో సోహైల్‌ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్ ఇతర ముఖ్యపాత్రలను పోషిస్తున్నారు. అజనీష్ లోక్‌నాథ్ సంగీతాన్నందిస్తున్నారు.

### 'బింబిసార'కు ప్రీక్వెల్

'బింబిసార' చిత్రం హీరో కల్యాణ్‌రామ్ కెరీర్‌లో ప్రత్యేకంగా నిలిచిపోయింది. త్రిగర్తల సామ్రాజ్యాధిపతి అయిన బింబిసారుడిగా ఆయన నటన ప్రేక్షకుల్ని ఎంతగానో ఆకట్టుకుంది. సోషియో ఫాంటసీ డ్రామాగా రూపొందిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కూడా భారీ వసూళ్లను రాబట్టింది. ఈ సినిమాకు రెండో భాగం ఉంటుందని గతంలోనే మేకర్స్ వెల్లడించారు. శుక్రవారం కల్యాణ్‌రామ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ సినిమా ప్రీక్వెల్ ప్రకటన చేశారు. దీనికి అనిల్ పాదూరి దర్శకత్వం వహించనున్నారు. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. 'బింబిసార కన్నా యుగాల ముందు త్రిగర్తలను ఏలిన లెజెండ్‌ని చూడడానికి సిద్ధంగా ఉండండి' అనే క్యాప్షన్‌తో ప్రీక్వెల్‌ను అనౌన్స్ చేశారు. ఈ ప్రీక్వెల్‌ను అత్యుత్తమ సాంకేతిక హంగులతో తెరకెక్కించబోతున్నామని చిత్ర బృందం పేర్కొంది. ఎన్టీఆర్ ఆర్ట్స్ పతాకంపై రూపొందనున్న ఈ సినిమా ప్రస్తుతం పూర్వ నిర్మాణ కార్యక్రమాలను జరుపుకుంటున్నది. త్వరలో ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నారు.

## దుల్కర్ సల్మాన్ జోడీగా 'ఉప్పెన' బ్యూటీ.?





మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్ 'కల్కి'లో మెరిసిన విషయం తెలిసిందే. ఈ సినిమాలో ప్రభాస్‌ను కాపాడే యోధుడి పాత్రలో కనిపించాడు. కనిపించింది కొద్దిసేపే అయిన గుర్తుండిపోయే పాత్రను పోషించాడు. అయితే దుల్కర్ సల్మాన్ ప్రస్తుతం 'లక్కీ భాస్కర్'తో ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. సార్ దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం సెప్టెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ చిత్రం అనంతరం దుల్కర్ తమిళ దర్శకుడితో సినిమా చేయబోతున్నట్లు తెలుస్తుంది. తమిళ దర్శకుడు సెల్వమని సెల్వరాజ్ దర్శకత్వంలో తన తదుపరి చిత్రాన్ని దుల్కర్ చేయబోతున్నట్లు సమాచారం. ఆ సినిమాలో దుల్కర్‌కి జోడీగా ఉప్పెన భామ కృతి శెట్టిని ఒకే చేసినట్లు సమాచారం. ఈ ప్రాజెక్టుని టాలీవుడ్ హీరో రానా నిర్మించడంతో పాటు ఈ మూవీలో కీలక పాత్రలో నటించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ ప్రాజెక్ట్‌పై మరిన్ని వివరాలను త్వరలోనే వెల్లడించనున్నట్లు సినీ వర్గాలు తెలిపాయి.




## రూ.800 కోట్ల క్లబ్‌లో 'కల్కి'..


బాక్సాఫీస్ బరిలో 'కల్కి' జైత్రయాత్ర కొనసాగుతున్నది. ప్రభాస్ కథానాయకుడిగా నాగ్‌అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన ఈ సైన్స్ ఫిక్షన్ చిత్రానికి ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. ఈ మూవీ కేవలం విడుదలైన నాలుగు రోజుల్లోనే రూ.555 కోట్ల వసూళ్లు రాబట్టిన విషయం తెలిసిందే. తాజాగా 10 రోజుల్లో రూ.800 కోట్ల గ్రాస్ వసూళ్లను రాబట్టింది. ఈ విషయాన్ని చిత్ర నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్ అధికారికంగా ప్రకటించింది. దీంతో తెలుగు ఇండస్ట్రీలో రూ.800 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టిన చిత్రాలలో కల్కి మూడో సినిమాగా నిలిచింది. ఇంతకుముందు ఈ రికార్డు బాహుబలి 2, ఆర్ఆర్ఆర్ చిత్రాల పేరిటా ఉన్నాయి. మరోవైపు టికెట్లు రేట్లు తగ్గడంతో మూవీ కలెక్షన్లు మరింత పేరిగే అవకాశం ఉంది. నాగ్ అశ్విన్ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. వైజయంతీ మూవీస్ తెరకెక్కించిన ఈ మూవీలో బాలీవుడ్ భామలు దీపికా పదుకొనే, దిశా పటానీ ఫీమేల్ లీడ్ రోల్స్‌లో నటించగా%ౌ% బెంగాలీ నటుడు శాశ్వత ఛటర్జీ విలన్‌గా నటించాడు. లెజెండరీ యాక్టర్లు అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, రాజేంద్రప్రసాద్, పశుపతి ఇతర కీలక పాత్రలు పోషించారు.

## లేడీ గూఢచారి అలియాభట్



స్పై యూనివర్స్ కథల్ని తెరకెక్కించడంలో యష్‌రాజ్ ఫిల్మ్స్‌ది ప్రత్యేకస్థానం. ఇప్పుడు తొలిసారిగా ఈ తరహా కథనే నిర్మిస్తూ కొత్త ప్రయోగానికి నాంది పలికారు యష్‌రాజ్ సంస్థవారు. ఈ సంస్థ నుంచి దేశంలోనే తొలిసారిగా లేడీ ఓరియెంటెడ్ స్పై మూవీ రానుంది. ఇందులో లేడీ స్పైగా అలియాభట్ లీడ్‌రోల్‌ను పోషించనుంది. ఆదిత్య చోప్రా నిర్మిస్తున్న చిత్రంలో శార్వారి కూడా మరో కీలక పాత్ర పోషిస్తున్నది. ఇందులో అలియాతోపాటు శార్వారీ కూడా స్పై ఏజెంట్‌గా కనిపించనుంది. ఈ సినిమాకు 'ఆల్ఫా' అనే పేరును ఖరారు చేశారు. 'ఆల్ఫా' అనే టైటిల్‌కి మగవారు మాత్రమేకాదు.. మహిళలూ అర్హులే అని చాటిచెప్పేలా ఈ సినిమా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. 'నిశితంగా గమనించండి.. ప్రతి నగరం ఒక అడవే.. ప్రతి అడవినీ ఏలేది.. ఆల్ఫా!'అని టైటిల్ రివీల్ వీడియోలో అలియా చెప్పిన డైలాగ్ ప్రస్తుతం బాగా వైరల్ అవుతున్నది. యష్‌రాజ్ ఫిల్మ్ నిర్మించిన 'ది రైల్వేమెన్' సినిమా ద్వారా మంచి పేరు తెచ్చుకున్న శివ్ రవైల్ ఈ చిత్రానికి దర్శకుడు.

## డబుల్ ఇస్మార్ట్‌తో రెండింతల వినోదం గ్యారెంటీ..!



రామ్ పోతినేని కథానాయకుడిగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందిస్తున్న 'డబుల్ ఇస్మార్ట్' చిత్రం షూటింగ్‌ను పూర్తి చేసుకుంది. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఆగస్ట్ 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా శుక్రవారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇటీవలే విడుదల చేసిన 'స్టెప్పా మార్' పాటకు మంచి స్పందన లభించిందని, ఓల్డ్‌సిటీ శంకర్‌గా రామ్ పాత్ర మాస్ అంశాలతో ఆకట్టుకుంటుందని, ప్రేక్షకులకు డబుల్ ఎంటర్‌టైన్‌మెంట్ గ్యారంటీ అని చిత్ర బృందం పేర్కొంది. కావ్య థాపర్, అలీ, గెటప్ శ్రీను తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: సాయి కె నాయుడు, జియాని జియాన్నెలి, సంగీతం: మణిశర్మ, నిర్మాతలు: పూరి జగన్నాథ్, ఛార్మికౌర్, రచన-దర్శకత్వం: పూరి జగన్నాథ్.

# నియోజకవర్గానికో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్

మూడవ పేజి తరువాయి

**హైదరాబాద్, నేటిధాత్రి :**
గ్రామీణ ప్రాంతాల్లోని యువత పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు ప్రతినియోజకవర్గంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను ప్రారంభించనున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి మల్లు విక్రమార్క అన్నారు. పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్కతో కలిసి సచివాలయంలో బడ్జెట్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంఅ ఆయన మాట్లాడుతూ పోటీ పరీక్షల కోచింగ్‌కు నిపుణులైన వారితో ఉచితంగా గ్రామీణ యువతకు శిక్షణ ఇప్పిస్తామన్నారు. నాలుగు నెలల్లో ఈ నాలెడ్జ్ సెంటర్ల నిర్మాణాలు పూర్తవుతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలన్నారు. యువత ఉపాధి లేక ఇబ్బందులుపడుతున్నారని. వారిని అలాగే వదిలేస్తే సమాజం ఇబ్బందిపడుతుందన్నారు. ఫీజు రీయింబ్స్‌మెంట్ పథకం అందుబాటులోకి రావడంతో వేలాది మంది బీటెక్ పూర్తి చేసి.. స్కిల్స్ లేక గ్రామాల్లోనే ఉండిపోతున్నారని.. ఆర్థికంగా ఉన్నవారు, తోడ్పాటు అందిన వారు విదేశాల్లో స్థిరపడుతున్నారన్నారు.

గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను హైదరాబాద్‌కే పరిమితం చేయకుండా మొదట పాత ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో సెంటర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలోని ఉపాధి కల్పన, మార్కెటింగ్ మిషన్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు ఎంతమందికి శిక్షణ ఇచ్చారు.. వారు ప్రస్తుతం ఏం చేస్తున్నారో వివరాలు సేకరించాలని ఆదేశించారు. హైదరాబాద్‌లోని సాఫ్ట్‌వేర్ కంపెనీలతో అనుసంధానం చేసుకొని ఉపాధి కల్పించే అంశంపై దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా మిషన్ మిషన్ భగీరథ పథకం పనితీరుపై ఈ నెల 15 వరకు నివేదిక ఇవ్వాలని కోరారు. నివేదికను అందరు ఎమ్మెల్యేలకు అందజేసి ఇంటింటికి నీరు అందుతుందా? అన్న విషయాన్ని నిర్ధారించుకోవాలన్నారు. మిషన్ భగీరథ నీటిని వినియోగించుకునే అంశం గ్రామసభల్లో ఓ ఎజెండాగా చేర్చాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఆర్థిక శాఖ అదనపు కార్యదర్శి హరిత, పంచాయతీరాజ్ శాఖ అధికారులు దివ్య దేవరాజన్, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబుతో విపక్ష ఎమ్మెల్యే భేటీ

మూడవ పేజి తరువాయి

**హైదరాబాద్, నేటిధాత్రి :**
రంగారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి శ్రీధర్‌బాబును శనివారం భారాస ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, వివేకానందగౌడ, అరికెపూడి గాంధీ, మాధవరం కృష్ణారావు, లక్ష్మారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి కలిశారు. నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈమేరకు నియోజకవర్గాల్లో అభివృద్ధి పనుల సంబంధించిన ప్రతిపాదనలను ఎమ్మెల్యేలు మంత్రికి అందజేశారు. జీహెచ్‌ఎంసీకి నిధులు విడుదల చేయాలని కోరారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి జీహెచ్‌ఎంసీకి నిధులు ఇవ్వలేదని మంత్రి దృష్టికి తెచ్చారు. సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును ఈ ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిశారు. నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి పనులు ప్రతిపాదనలను మంత్రి శ్రీధర్ బాబుకు అందించారు ఎమ్మెల్యేలు. జీహెచ్‌ఎంసీకి నిధులు విడుదల చేయాలని మంత్రిని కోరారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటైన నుంచి జీహెచ్‌ఎంసీకి నిధులు ఇవ్వలేదన్నారు. కూకట్ పల్లి నియోజకర్గంలోని చెరువులు, కుంటల్లో పెరిగిపోయిన గుర్రపు డెక్క తొలగించాలని.. దోమలను నివారించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. నియోజకర్గంలోని అన్ని డివిజన్ లలో ఎలక్ట్రికల్ పోల్స్, వీధి దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. కూకట్ పల్లి, మూసాపేట్ సర్కిళ్ళ పరిధిలో నెలకొన్న శానిటేషన్ సమస్యలు పరిష్కరించాలని, అలాగే కూకట్ పల్లి నియోజకవర్గం లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఎమ్మెల్యే ల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు రాజకీయాలకు అతీతంగా పనులు చేయడం జరుగుతుందన్నారు.
తప్పకుండా మీ సమస్యలను తీరుస్తామని హామీ ఇచ్చారు.
ఇదిలావుంటే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మంత్రిని కలవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే ఏడుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు,



ఆరుగురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ లో చేరిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఈ ఆరుగురు ఎమ్మెల్యేలు కూడా రేపో మాపో బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరుతారనే ప్రచారం జరుగుతోంది. బీఆర్ఎస్ కు చెందిన 20 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరుతారని ఇప్పటికే పలువురు మంత్రులు చెప్పిన సంగతి తెలిసిందే..

# గురుకుల హాస్టల్‌లో బీరు సీసాలు లభ్యం

మూడవ పేజి తరువాయి

**సూర్యాపేట, నేటిధాత్రి :**
విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఓ ప్రిన్సిపాల్ తప్పటడుగులు వేశారు. విద్యార్థినులకు, టీచర్లకు ఆదర్శంగా ఉండాల్సిన ఆ ప్రిన్సిపాల్.. చెడు కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు విద్యార్థినులు ఆరోపిస్తున్నారు. మానసికంగా, శారీకంగా వేధింపులకు గురి చేస్తున్న ఆ ప్రిన్సిపాల్ తమకొద్దు అంటూ విద్యార్థినులు రోడ్డెక్కారు.
సూర్యాపేట జిల్లా బాలెంల సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ శైలజ రాత్రి సమయాల్లో బీర్లు సేవిస్తున్నట్లు విద్యార్థినులు ఆరోపిస్తున్నారు. హాస్టల్ గదిలో లభ్యమైన బీరు సీసాలను కూడా విద్యార్థినులు మీడియాకు చూపించారు. కేర్ టేకర్‌తో కలిసి ప్రిన్సిపాల్ శైలజ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, మద్యం కూడా సేవిస్తున్నారని విద్యార్థినులు ఆరోపిస్తున్నారు. రోడ్డెక్కిన విద్యార్థినులు మీడియాతో మాట్లాడుతూ.. అమ్మాయిలని కూడా చూడకుండా ప్రిన్సిపాల్ ఇష్టమొచ్చినట్లు అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని పేర్కొన్నారు. తమ తల్లిదండ్రులు వచ్చినా కూడా వారితో కూడా ప్రిన్సిపాల్ బూతులు మాట్లాడి మానసిక వేధింపులకు గురి చేశారన్నారు. కొద్ది రోజుల క్రితం శైలజ కుమారుడు హాస్టల్‌కు వచ్చి వారం రోజుల పాటు ఉన్నాడని, అమ్మాయిల హాస్టల్‌లో అతనికి ఏం పని అని విద్యార్థినులు ప్రశ్నించారు. ఆ సమయంలో తాము ఇబ్బందిగా ఫీలయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు. ఏసీటీ మేడం అండతోనే ప్రిన్సిపాల్ శైలజ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ, తమపై దౌర్జన్యం చేస్తున్నారని విద్యార్థినులు వాపోయారు. తాగిన మత్తులో తమను ఏం చేస్తారోనని భయంగా ఉందని విద్యార్థినులు పేర్కొన్నారు. తక్షణమే ప్రిన్సిపాల్ శైలజతో పాటు ఏసీటీ మేడంను విధుల నుంచి సస్పెండ్ చేయాలని విద్యార్థినులు డిమాండ్ చేశారు.

# నీట్ యూజి కౌన్సిలింగ్ వాయిదా

మూడవ పేజి తరువాయి

## తదుపరి ఉత్వర్వులు ఇచ్చేవరకు నిలిపివేత

**న్యూఢిల్లీ, నేటిధాత్రి :**
వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ యూజీ 2024 పరీక్షలో అక్రమాల వ్యవహారం తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ వివాదం వేళ నీట్ యూజీ కౌన్సెలింగ్‌ను జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ వాయిదా వేసింది. వాస్తవానికి ఈ కౌన్సెలింగ్ పక్రియ శనివారం నుంచే ప్రారంభం కావాల్సి ఉండగా.. తదుపరి నోటీసులు ఇచ్చేంత వరకు దాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎన్‌టీఏ వెల్లడించింది. కొత్త తేదీలను కేంద్ర విద్యాశాఖ త్వరలోనే ప్రకటిస్తుందని తెలిపింది. కాగా.. నీట్ కౌన్సెలింగ్‌ను వాయిదా వేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించినప్పటికీ ఎన్‌టీఏ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఈ ఏడాది మే 5వ తేదీన దేశవ్యాప్తంగా నీట్ యూజీ 2024 పరీక్ష నిర్వహించారు. అయితే పరీక్ష పేపర్ లీక్ అవడంతో పాటు పరీక్ష నిర్వహణలో అవకతవకలు చోటుచేసుకున్నట్లు వార్తలు రావడంతో దేశవ్యాప్తంగా ఆందోళనలు జరిగాయి. ఫలితాల్లో ఏకంగా 67 మందికి జాతీయస్థాయిలో మొదటి ర్యాంకు రావడంపైనా పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. నీట్ అభ్యర్థుల్లో 1563 మందికి గ్రేస్ మార్కులు కలపడం, ఓఎంఆర్ షీట్లు అందకపోవడం, న్యాయస్థానం పర్యవేక్షణలో దర్యాప్తు సహా నీట్‌ను రద్దు చేయాలన్న డిమాండ్లతో సుప్రీం కోర్టులో దాదాపు 26 పిటిషన్లు దాఖలయ్యాయి. నీట్-యూజీ పరీక్షను రద్దు చేయడం హేతుబద్ధం కాదు. దీనిపై గతంలో విచారణ జరిపిన న్యాయస్థానం.. కౌన్సెలింగ్ వాయిదా వేయాలన్న పిటిషనర్ల అభ్యర్థులను తోసిపుచ్చింది. మరోవైపు, సుప్రీం ఆదేశాల మేరకు ఇటీవల గ్రేస్ మార్కులు కలిపిన విద్యార్థులకు మళ్లీ పరీక్ష నిర్వహించి సవరించిన నీట్ ర్యాంకుల జాబితాను ఎన్‌టీఏ విడుదల చేసింది. ఈ క్రమంలోనే అక్రమాల ఆరోపణలపై కేంద్రం, ఎన్‌టీఏ శుక్రవారం సర్వోన్నత న్యాయస్థానానికి అఫిడవిట్లు సమర్పించాయి. నీట్-యూజీ పరీక్షను రద్దు చేయడం వల్ల నిజాయతీ కలిగిన లక్షల మంది అభ్యర్థులు నష్టపోతారని కేంద్రం సుప్రీంకోర్టు (ఘాబూసు।ప। అనీబీసబి)కు తెలిపింది. పెద్ద ఎత్తున అక్రమాలు జరిగినట్లు రుజువులు లేనప్పుడు ఆ చర్య చేపట్టడం హేతుబద్ధం కాదని స్పష్టం చేసింది. ఈ పిటిషన్లపై జులై 8న తదుపరి విచారణ జరగనుంది. ఈ పరిణామాల వేళ కౌన్సెలింగ్‌ను వాయిదా వేయడం గమనార్హం.

# ఆ ఏడుగురితో రాజీనామా చేయించాలి

మూడవ పేజి తరువాయి

**హైదరాబాద్, నేటిధాత్రి :**
కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ రాజకీయ విలువలకు కట్టుబడి ఉంటే కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నేతలతో వారి ఎమ్మెల్యేల పదవులకు రాజీనామా చేయించాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సవాల్ విసిరారు. తెలంగాణ భవన్‌లో నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.
రాజ్యాంగ స్ఫూర్తి, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతామని రాహుల్ గాంధీ పాదయాత్రలో ప్రకటించారు. రాజ్యాంగాన్ని పట్టుకుని ప్రమాణస్వీకారం చేసిన రాహుల్ గాంధీ మరో చేత్తో బీఆర్ఎస్ నేతల చేతులు పట్టుకుంటున్నారు. అలాంటప్పుడు రాహుల్ గాంధీ రాజ్యాంగ విలువలను కాపాడుతున్నారా..? అంటే లేదనే చెప్పాలి. ఇతర పార్టీల వారు కాంగ్రెస్ పార్టీలో చేరాల్సి వస్తే రాజీనామా చేయాలని రాహుల్ గాంధీ ఎందుకు అనడం లేదు. పార్లమెంట్‌లో నాగరిక పౌరుడిగా ప్రశ్నిస్తానంటూనే రాష్ట్రాల్లో ఏం చేస్తున్నారు.. పచ్చి అవకాశవాదానికి నిదర్శనంగా ఉంది రాహుల్ గాంధీ తీరు అని నిరంజన్ రెడ్డి మండిపడ్డారు.
మొన్నటి ఎన్నికల్లో మోదీ కష్టంగా గెలిచారు. మీరు దేశానికి ఏదో గొప్ప చేయబోతున్నామని చెప్పుకుంటున్నారు. కానీ పార్టీ ఫిరాయింపులకు పాల్పడితే రాజకీయ పక్షాలు మిమ్మల్ని వదిలిపెట్టరు. కాంగ్రెస్ చేరిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలను ఎదుర్కొనే దమ్ము ధైర్యం లేదా..? ఆ ధైర్యం లేనప్పుడు భారత పార్లమెంట్‌ను భవిష్యత్‌లో ఎలా నడిపిస్తారు. ఇతరులకు పుట్టిన కొడుకులను నా కొడుకులు అని నామకరణం చేస్తే గొప్పతనం అవుతందా..? అని నిరంజన్ రెడ్డి నిలదీశారు. వివిధ అంశాలతో రాహుల్ గాంధీకి నాలుగు పేజీల లేఖను పంపిస్తున్నాం అని మాజీ మంత్రి తెలిపారు.

# ఈ నెల 22 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

మూడవ పేజి తరువాయి

**న్యూ ఢిల్లీ, నేటిధాత్రి :**
జూన్ 18వ లోక్‌సభ కొలు వుదీరిన విషయం తెలిసిం దే. జూన్ 24వ తేదీన 18వ లోక్‌సభ మొదటి సెషన్ ప్రారంభం కాగా.. జూన్ 26న ఓం బిర్లా వరుసగా రెండోసారి లోక్ సభ స్పీకర్ గా ఎన్నికయ్యారు. ఇక తొలి సమావేశాలు ముగియడంతో ఇప్పుడు కేంద్రం బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం ఫిక్స్ చేసింది. ఈనెల 22వ తేదీ నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమా వేశాలు ప్రారంభం కానున్న ట్లు పార్లమెంటరీ వ్యవహా రాల శాఖ మంత్రి కిరణ్ రిజుజు శనివారం ప్రకటించారు. ఆగస్టు 12 వరకూ ఈ సమావేశాలు జరగనున్నట్లు తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పూర్తి స్థాయి బడ్జెట్‌ను జులై 23న లోక్‌సభలో ప్రవేశపెట్ట నున్నట్లు వెల్లడించారు. ఇదిలా ఉండగా.. లోక్‌సభ ఎన్నికలకు ముందు ఈ ఏడాది ఫిబ్రవరిలో మధ్యం తర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఎన్నిక ల అనంతరం పూర్తిస్థాయి లో బడ్జెట్ ప్రవేశపెట్టను న్నట్లు ప్రభుత్వం అప్పట్లో తెలిపింది. ఈ నేపథ్యంలోనే కొత్త ప్రభుత్వం కొలువుదీరడంతో 2024-25 సంవత్సరానికి సంబంధించి పూర్తి స్థాయి బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సభలో ప్రవేశ పెట్టనున్నారు...

# ప్రభుత్వ సలహాదారుగా కెకె

మూడవ పేజి తరువాయి

**హైదరాబాద్, నేటిధాత్రి :**
మాజీ ఎంపీ, సీనియర్ నేత కే.కేశవరావు ప్రభుత్వ సలహాదారుగా నియమితులయ్యారు. ఆయనకు కేబినెట్ హోదా కల్పిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. బీఆర్ ఎస్ పార్టీలో సీనియర్ లీడర్‌గా, కేసీఆర్ కు సన్నిహితుడిగా కొనసాగిన కేకే .. ఈ మధ్యే ఎఐసిసి చీఫ్ మల్లికార్జున ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. తర్వాత రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. కేకే కూతురు జిహెచ్‌ఎంసి మేయర్ గా ఉన్న గద్వాల్ విజయలక్ష్మి కూడా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన సంగతి తెలిసిందే. కెకె రాజ్యసభ ఎంపీగా తన పదవీకాలం ఇంకా రెండేండ్లు మిగిలి ఉండగానే రాజీనామా చేశారు. తాను బీఆర్ఎస్ పార్టీ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యానని... ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో నైతిక విలువలకు కట్టుబడి రాజీనామా చేశాను అని తెలిపారు. 2026 ఏప్రిల్ 9 వరకు రాజ్యసభ ఎంపీగా కేకే పదవీకాలం ఉంది. బీఆర్ఎస్ సెక్రటరీ జనరల్‌గా పని చేసిన కేకే..జూలై 3న కాంగ్రెస్‌లో చేరారు. గతంలో కాంగ్రెస్ లోనే సుదీర్ఘకాలం ఉన్న ఆయన.. పీసీసీ చీఫ్‌గా పని చేశారు. తిరిగి కాంగ్రెస్‌లో చేరడంతో సిఎం ఆయనకు సలహాదారు పదవిని కట్టబెట్టారు.

# ఏడాదికి రెండు సార్లు టెట్ నిర్వహణ

మూడవ పేజి తరువాయి

**హైదరాబాద్, నేటిధాత్రి :**
టీచర్ పోస్టులకు ప్రిపేరయ్యే అభ్యర్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. ఇక నుంచి ఏడాదికి రెండు సార్లు టెట్(టీచర్ ఎలిజబిలిటీ టెస్ట్) నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతి ఏడాది జూన్ నెలలో ఒకసారి, డిసెంబర్ నెలలో మరోసారి టెట్ నిర్వహించను న్నారు. ఇక ఒక అభ్యర్థి ఎన్నిసార్లైనా టెట్ రానుకోవచ్చని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అయితే టెట్‌లో ఉత్తీర్ణత సాధించిన వారికే డీఎస్సీ రానుకునేందుకు అవకాశం కల్పించనున్నారు. టెట్ మార్కులను




డీఎస్సీలో వెయిటేజీ ఇవ్వనున్నారు.
గతంలోనే నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (ఎన్?సీటీఈ) ఏటా రెండుసార్లు టెట్ నిర్వహించాలని రాష్ట్రాలను ఆదేశించిన సంగతి తెలిసిందే. అంతేకాకుండా టెట్ గడువును జీవితకాలానికి పెంచింది కేంద్ర ప్రభుత్వం. దీంతో ఒక్కసారి క్వాలిఫై అయితే, మరోసారి రాయాల్సిన అవసరం లేదు. టెట్ మార్కులకు డీఎస్సీలో వెయిటేజీ ఉండటంతో కేవలం ఇప్పటికే టెట్ క్వాలిఫై అయిన అభ్యర్థులు తమ స్కోర్ పెంచుకునేందుకు మాత్రమే రాసుకోవచ్చు.

# నేడు గోల్కొండ బోనాలు



మూడవ పేజి తరువాయి

**హైదరాబాద్, నేటిధాత్రి :**
తెలంగాణలో ఆషాఢ బోనాల పండుగను ఎంతో భక్తితో చేసుకుం టారు. ఆదివారం గోల్కొండ బోనాలతో పండగలు ప్రారంభం అవుతాయి. తరవాత సికిందరాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి బోనమెత్తుతారు. తరవాత పాతబస్తీ లాల్‌దర్వాజ అమ్మవారి బోనాలు వరుస ఆదివారాల్లో జరుగుతాయి. గోల్కొండ బోనాల జాతర ఆదివారం నుంచి ప్రారంభం కానుంది. కోటలోని అమ్మవారికి తొలి బోనం సమర్పించడంతో ప్రారంభమయ్యే ఈ వేడుక సిటీలో దాదాపు నెల రోజుల పాటు జరగనుంది. కోటలోని అమ్మవారికి తొ÷-టటెల, ఫలహార బండ్ల ఊరేగింపులు, రంగం, బలిగంప ఊరేగింపు వంటి వాటితో నగర వీధులు కోలాహలంగా మారనున్నాయి. ఈ నెల 14న సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి, 21న లాల్ దర్వాజ శ్రీ సింహవాహిని అమ్మవారికి యాత్రికులు బోనాలు సమర్పిస్తారు. తిరిగి గోల్కొండ కోటలో బోనాల సమర్పణతో వేడుక ముగియనుంది. జాతర ప్రారంభ సూచికగా జగదాంబిక అమ్మవారి ఆలయ మార్గంలోని మెట్లకు స్థానికులు శుక్రవారం పూజలు చేశారు. సిటీలో అత్యంత వేడుకగా జరిగే బోనాల జాతర కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు చెప్పారు. సిటీలోని అమ్మవారి ఆలయాలను అందంగా ముస్తాబు చేసినట్లు వెల్లడించారు. సంబరాలు ప్రశాంతంగా జరిగేలా పలు సెన్సిటివ్ ఏరియాలలో బలగాలను మోహరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఆషాడ మాసంలో బోనాల శోభతో రాష్ట్రమంతట కూడా అమ్మవారి ఆలయాల్లో ఆదివారం, గురువారం బోనాలను సమర్పిస్తారు. ఈ నేపథ్యంలో ఈసారి కూడా బోనాల పండుగ ఆదివారం జులై 7 నుంచి ప్రారంభంకానుంది. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను రాష్ట్ర, దేశ వ్యాప్తంగా నిలిచేలా ఉత్సవాలు నిర్వహించాలని సీఎం ఆదేశించారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శనివారం బేగంపేట హోటల్ హరితా టూరిజం ప్లాజాలో ఆషాఢ మాసం బోనాల దశాబ్ద ఉత్సవాలు 2024కి సంబంధించిన దేవాలయాల కమిటీలకు చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. దశాబ్ది ఉత్సవాల వేళ బోనాలను పటిష్టంగా నిర్వహిస్తామని మంత్రి సురేఖ తెలిపారు. తమకు ఇప్పుడు కలిసి వచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి అందరికీ ఆషాఢ మాస బోనాల ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రమంతా సమృద్ధిగా వర్షాలు పడి, మంచి పంటలు పండాలని ప్రజలంతా సంతోషాలతో ఉండలని అమ్మవారిని కోరుకుంటున్నా మన్నారు. జూలై 7వ తేదీ నుండి గోల్కొండ బోనాలతో ఆషాఢ మాస బోనాల ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. తెలంగాణ ఆషాఢ మాస దశాబ్ది బోనాల ఉత్సవాలను ఘనంగా జరపడానికి ప్రభుత్వం తరుపున అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. అధికారులను, స్థానిక దేవాలయాల కమిటీలను సమన్వయం చేసుకుంటూ ఉత్సవాలు విజయవంతం అయ్యేలా చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం ఎన్ని ఏర్పాట్లు చేసినా ఉత్సవాల విజయవంతానికి హైదరాబాద్ ప్రజల సహకారం కావాలని అన్నారు. ఏ విధమైన సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం తరుపున అధికారులను ఆదేశించామన్నారు. శాంతి భద్రతలను కాపాడుతూ ఉత్సవాలను విజయవంతం చేయడానికి అందరూ భాగస్వామ్యం కావాలని చెప్పారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ.. సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి అదనపు నిధులు తీసుకొచ్చారన్నారు. నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఇదిలావుంటే ఆషాడమాసంలో గ్రామదేవతలను పూజించే సంప్రదాయం విస్తృతంగా కనపిస్తుంది. ముఖ్యంగా గ్రామాల్లో ఈ సంప్రదాయాలు ఎక్కువగా కనిపిస్తాయి. బోనాల విషయానికొస్తే సికింద్రాబాద్, హైదరాబాద్ తో పాటూ తెలంగాణ వ్యాప్తంగా,రాయలసీమలో కొన్ని ప్రాంతాల్లో ఉండే హిందువులు జరుపుకుంటారు. భాగ్యనగరంలో బోనాలంటే ఆ కళే వేరు. దీన్నే ఆషాడం జాతర అనికూడా పిలుస్తారు. 1869లో జంట నగరాలలో ప్లేగువ్యాధి వ్యాపించినప్పుడు అమ్మవారి ఆగ్రహానికి గురయ్యామని భావించిన ప్రజలంతా అమ్మను శాంతింపజేసేందుకు ఈ పండుగ చేయడం ప్రారంభించారు. ఈ ఉత్సవం ముందుగా గోల్కొండలో కొలువై ఉన్న మహంకాళీ ఆలయం నుంచి ప్రారంభమై సికింద్రాబాద్, పాతబస్తీ ఆలయాల్లో వరుసగా జరుగుతుంది. ఈఉత్సవాల వేడుకల్లో ప్రధానమైనవి 8 అంగాలు.. ఘటోత్సవం, బోనాలు సమర్పించడం మొదలు.. రంగం, నిమజ్జనం వరకు ఉంటాయి. ప్రత్యేకమైన ఘటం (కలశం)లో అమ్మవారిని ఆవాహనచేసి ఊరేగింపుగా తీసుకెళతారు. బోనాలు ప్రారంభమైన మొదటి రోజు( జులై 7నుంచి) నుంచి పద్నాలుగో రోజు వరకూ ప్రతి రోజూ రెండు పూటలా అమ్మవారు కలశం రూపంలో నగరాల్లో, ఊర్లలో తిరుగుతూ భక్తుల నుంచి పూజలందుకుంటుంది. ఘటం అంటే కళశం నగరవీధులగుండా ఉరేగింపుగా తీసుకెళతారు. ఈ ఘటంపై అమ్మవారి రూపాన్ని చిత్రీకరిస్తారు. ఆలయ పూజారి ఒళ్లంతా పసుపు పూసుకుని ఘటాన్ని ఊరేగిస్తారు.. బోనం అంటే భోజనం..అనుక్షణం కాపాడే శక్తి స్వరూపిణికి కృతజ్ఞతా పూర్వకంగా సమర్పించే ఆహారం. ఎవరెవరు ఎలాంటి మొక్కులు తీర్చుకుంటామని మొక్కుకున్నారో అవన్నీ అమ్మకు చెల్లిస్తారు. ముఖ్యంగా చక్కెరపొంగలి, బెల్లపు పొంగలి, కట్టెపొంగలి, పసుపు అన్నం ఇలా వివిధ రకాల ఆహారాన్ని సమర్పిస్తారు. ఇల్లు వాకిలి శుభ్రంచేసి , తలకు స్నానం ఆచరించి, నూతన వస్త్రాలు ధరించి ..నైవేద్యం తయారు చేస్తారు. పసుపు, కుంకుమ, వేపాకులతో అలంకరించిన పాత్రలో అన్నాన్ని ఉంచి దానిపై మూతపెట్టి దీపం వెలిగించి..గుంపుగా వెళ్లి మొక్కులు చెల్లించుకుంటారు. సర్వ రోగనివారిణి అయిన వేపాకులను ఎన్నో ఔషధ గుణాలన్న పసుపునీటిలో ముంచి అమ్మవారికి సమర్పించే ఆచారాన్నే వేపాకు సమర్పించడం అంటారు. వానాకాలం మొదలైన సందర్భంగా వ్యాపించే క్రిమికీటకాలను తరిమికొట్టేందుకు క్రిమినాశినిగా వేపాకు ఉపయోగపడుతుంది... పైగా అమ్మవారికి అత్యంత ప్రీతికరమైన వృక్షం కూడా ఇదే. బోనాలు జరుపుకునే రోజు భక్తులంతా..నియమ నిష్టలతో తయారు చేసిన నైవేద్యాలను తీసుకొచ్చి బండ్లలో పెట్టిన తర్వాత ఆ బండి ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తుంది. దీనినే ఫలహారబండి ఉత్సవం అంటారు. పోతురాజు అంటే ఏడుగులు అమ్మవార్లకు సోదరుడు. బోనాలు పండుగలో పోతురాజలే ప్రత్యేక ఆకర్షణ. ప్రతి బస్తీనుంచి పోతురాజు అమ్మవారి ఆలయం వరకూ విన్యాసాలు చేసుకుంటూ వెళతారు. కాళ్ళకి గజ్జెలుకట్టి, ఒళ్ళంతా పసుపు పూసుకుని, పసుపు నీటిలో ముంచిన ఎర్రటి వస్త్రాన్ని ధరించి...కళ్లకు కాటుక, కుంకుమతో పెద్ద బొట్టు, నడుముకు వేపాకు చుట్టి..పసుపు రంగు కొరటా ఝుళిపించి నాట్యం చేస్తూ ఫలహారం బండి ముందు నడుస్తాడు.

రంగం: బోనాలలో చివరి రోజు జరిగే ముఖ్యమైన ఘట్టం రంగం. అమ్మవారి సన్నిధికి ఎదురుగా ముఖమంటపంలో ఉన్న మాతంగీశ్వరి ఆలయంలో అమ్మవారికి ఎదురుగా ఓ స్త్రీ మట్టి కుండ మీద నిలబడి భవిష్యవాణి చెబుతుంది. దేశ రాజకీయం, వ్యవసాయం, వ్యాధులు, ప్రకృతి వైపరీత్యాల గురించి అమ్మవారు భవిష్యవాణి చెబుతుంది. రంగం ముగిసిన మర్నాడు పోతురాజులు అమ్మవారి సన్నిధిలో భక్తితో తాండవం చేస్తారు. ఆ సందర్భంలో సొరకాయ, ఎర్ర గుమ్మడికాయ వంటి కూరగాయల్ని పగుల గొట్టి అమ్మవారికి బలి ఇస్తారు. అప్పట్లో జంతువులను బలిచ్చేవారు.బలిచ్చే కార్యక్రమం అయిపోయిన తర్వాత అమ్మవారి చిత్రపటాన్ని అలంకరించి కలశాలతో పాటూ ఏనుగుపై ఎక్కించి మంగళవాయిద్యాల మధ్య ఊరేగించి నిమజ్జనం చేస్తారు.





# 5 గ్రామాలను కోరిన సీఎం రేవంత్

**హైదరాబాద్, నేటిధాత్రి :**
విభజన సమస్యల పరిష్కారమే అజెండాగా హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ముగిసింది. దాదాపు రెండు గంటలపాటు సాగిన భేటీలో పది కీలక అంశాలపై ముఖ్యమంత్రులు చర్చించారు. సమస్యల పరిష్కారానికి మంత్రులతో ఒక కమిటీ, అధికారులతో మరో కమిటీ వేయాలని నిర్ణయించినట్టు సమాచారం. ముఖ్యంగా ఇరు రాష్ట్రాల ప్రయోజనాలకు భంగం కలగకుండా పరిష్కారాలు ఉండాలని సమావేశంలో నిర్ణయించారు. పెండింగ్ సమస్యల పరిష్కారంపై ఇద్దరు ముఖ్యమంత్రులు అధికారుల సూచనలు తీసుకున్నారు. న్యాయపరమైన చిక్కులపై కూడా చర్చించారు. షెడ్యూల్ 10లోని అంశాలపైనే ప్రధానంగా చర్చ జరిగింది. నిర్ణీత వ్యవధిలో సమస్యలు పరిష్కరించుకోవాలనే ఏకాభిప్రాయానికి ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వచ్చినట్టు తెలిసింది. తెలంగాణ నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, సీఎస్ శాంతి కుమారి పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు మంత్రులు అనగాని సత్యప్రసాద్, బి.సి.జనార్దన్‌రెడ్డి, కందుల దుర్గేష్, సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్, ఇతర అధికారులు హాజరయ్యారు. ప్రధానంగా చర్చించిన అంశాల్లో ఇవి ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ చట్టం షెడ్యూలు 9, 10లో పేర్కొన్న సంస్థల ఆస్తుల పంపకాలు. విభజన చట్టంలో పేర్కొనని సంస్థల ఆస్తుల పంపకాలు. ఆంధ్రప్రదేశ్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ అంశాలు. పెండింగ్ విద్యుత్తు బిల్లులు, విదేశీ రుణసాయంతో ఉమ్మడి రాష్ట్రంలో 15 ప్రాజెక్టులు నిర్మించారు. వాటి అప్పుల పంపకాలు. ఉమ్మడి సంస్థలకు చేసిన ఖర్చుకు చెల్లింపులు. హైదరాబాద్‌లో ఉన్న మూడు భవనాలు ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించే అంశం. లేబర్ సెస్ పంపకాలు. ఉద్యోగుల విభజన అంశాలు చర్చకు వచ్చాయి. మంత్రుల, అధికారుల కమిటీ వీటిపై చర్చించనుంది. హైదరాబాద్‌లోని ప్రజాభవన్ వేదికగా తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ప్రారంభమైంది. రేవంత్ ఎలా ఉన్నావంటూ చంద్రబాబు ఆప్యాయంగా పలకరించారు. కొద్దిసేపు ఇద్దరు నేతలు మాట్లాడుకున్న తర్వాత సమావేశం ప్రారంభమైంది. ప్రస్తుతం అధికారుల సమక్షంలో విభజన చట్టంలో అంశాలు, ఆస్తుల పంపకంపై చర్చించారు. ఇద్దరు సీఎంల భేటీలో దీర్ఘకాలంగా పరిష్కారం కానీ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ప్రజలు ఆశిస్తున్నారు. ఏపీ కొన్ని డిమాండ్లను తెలంగాణ ప్రభుత్వం ముందు పెట్టగా.. తెలంగాణ కొన్ని డిమాండ్లను ఏపీ ప్రభుత్వం ముందు పెడుతోంది. కొన్ని అంశాల్లో మాత్రం ఏకాభిప్రాయం వచ్చే అవకాశం కనిపించడం లేదు. ముఖ్యంగా విలీన గ్రామాల విషయంలో చర్చించినట్లు తెలుస్తోంది. 2014లో టీడీపీ ప్రభుత్వం ఏర్పడటానికి ముందు భవిష్యత్తులో పోలవరం ప్రాజెక్టుకు ఎటువంటి సమస్య తలెత్తకుండా ఉం

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999